1st Year
Happy Work Anniversary.

షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 48 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 16 ఫిబ్రవరి 2025 పేజీలు 8 : వెల 5/- ఒంగోలు

VOLUME : 02 ISSUE : 47 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 16 Februry 2025 PAGES : 8 PRICE : 5/-



# పులివెందులలో పాగా సాధ్యమేనా

- జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల మీదే ఫోకస్ పెట్టిందట టీడీపీ.
- గతేడాది జూన్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమలో యాక్టివిటీ బాగా పెంచింది సైకిల్ పార్టీ
- ఓవైపు టీడీపీ, మరోవైపు జనసేన..జగన్ కంచుకోటను బద్దలు కొట్టాలని ఫిక్స్ అయినట్లే కనిపిస్తోంది.
- రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు జగన్ సొంత ఇలాఖగా చెప్పుకునే పులివెందులలో టీడీపీ ఆపరేషన్ ఊపందుకుంది
- రాయలసీమ నాలుగు జిల్లాల పరిస్థితి ఎలా ఉన్నా..పులివెందుల రాజకీయం మాత్రం నెక్స్ట్ లెవల్లో ఉంటుంది

**కడప**

కొడితే ఏనుగు కుంభస్థలాన్నే కొట్టాలన్నట్లుగా.. జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల మీదే ఫోకస్ పెట్టిందట టీడీపీ. గతేడాది జూన్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాయలసీమలో యాక్టివిటీ బాగా పెంచింది సైకిల్ పార్టీ. ఓవైపు టీడీపీ, మరోవైపు జనసేన..జగన్ కంచుకోటను బద్దలు కొట్టాలని ఫిక్స్ అయినట్లే కనిపిస్తోంది. రాయలసీమ నాలుగు జిల్లాలతో పాటు జగన్ సొంత ఇలాఖగా చెప్పుకునే పులివెందులలో టీడీపీ ఆపరేషన్ ఊపందుకుంది రాయలసీమ నాలుగు జిల్లాల పరిస్థితి ఎలా ఉన్నా..పులివెందుల రాజకీయం మాత్రం నెక్స్ట్ లెవల్లో ఉంటుంది. వార్ వన్ సైడే అన్నట్లుగా..పులివెందుల నియోజకవర్గంలో ఏ ఎన్నిక జరిగినా అప్పుడు కాంగ్రెస్కు..తర్వాత వైసీపీకి అనుకూలంగా ఫలితాలు వస్తున్నాయి. ఇప్పటివరకు టీడీపీ ఏ ఎన్నికల్లో కూడా పులివెందులలో తమ ప్రభావం చూపలేకపోయింది. పులివెందుల మున్సిపాలిటీలో ఇతర పార్టీల అభ్యర్థులు పోటీ చేయడమే అతికష్టమంటే.. గెలుపు అనేది ఊహలకు కూడా అందకపోయేది. అలా జగన్ కుటుంబం పులివెందులలో ఆధిపత్యం చలాయిస్తూ వస్తోంది. - మిగతా 3లో

### అధికారంలో ఉన్నప్పుడు
# రెచ్చిపోయారు



- వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టుపై తొలిసారి స్పందించిన మంత్రి లోకేశ్..
- దళితుడ్ని కిడ్నాప్ చేసినందుకు వంశీని అరెస్ట్ చేశారు
- వంశీపై చట్టపరమైన చర్యలు ఉంటాయి
- తప్పు చేసిన వైసీపీ నేతలు శిక్షలు తప్పించుకోలేరు
- గత ప్రభుత్వ హయాంలో జగన్ అరాచక పాలనను అందరూ చూశారు

**కృష్ణా జిల్లా:**

కిడ్నాప్ కేసులో మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత వల్లభనేని వంశీ అరెస్టుపై ఏపీ విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ఆ పార్టీ నేతలు రెచ్చిపోయారని లోకేశ్ మండిపడ్డారు. ఇష్టమ్నొచ్చినట్లు వ్యవహరించి ప్రజలు, ప్రతిపక్ష నేతలను తీవ్ర ఇబ్బందులకు గురి చేశారని ధ్వజమెత్తారు. విశాఖ పర్యటన ముగించుకుని గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న లోకేశ్ మీడియాతో మాట్లాడారు. 2019 -2024 మధ్య ఆంధ్రప్రదేశ్లో ఎలాంటి పాలన జరిగిందో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని - మిగతా 3లో



## ఏఐపై వట్టి మాటలు కాదు, గట్టి చేతలు కావాలి

- ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాంకేతికతను భారత్ అందిపుచ్చుకోవడం లేదు
- వట్టి మాటలతో ప్రయోజనం ఉండదు
- "డ్రోన్లు యుద్ధరంగంలో విప్లవాత్మకమైన మార్పులు చేశాయి
- బ్యాటరీలు, మోటార్లు, ఆప్టికల్స్ జత చేయడంలో యుద్ధభూమితో కమ్యూనికేట్ అవుతున్నాయి
- డ్రోన్లు కేవలం సాంకేతికత మాత్రమే కాదు
- బలమైన పారిశ్రామిక వ్యవస్థతో ఉత్పత్తి చేసిన ఆవిష్కరణలు
- కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ


# గిరిజన చట్టాలను కాపాడతాం

- గిరిజనులకు రాజకీయ అవకాశాలు ఇచ్చింది టీడీపీనే
- గిరిజనుల్లో పేదరికాన్ని రూపుమాపుతాం
- సేవాలాల్ సేవలు భావితరాలకు ఆదర్శనీయం



**అమరావతి**

సమగ్ర ప్రణాళికతో గిరిజనుల్లో పేదరికాన్ని నిర్మూలిస్తామని, గిరిజన చట్టాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గిరిజనులను ఆర్థికంగా ఆదుకునేందుకు ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని ఆయన స్ఫూర్తితో గిరిజనులకు రాజకీయ అవకాశాలు కల్పించి అండగా నిలిచామని తెలిపారు. బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి సందర్భంగా ఉండవల్లిలోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ముఖ్యమంత్రి నివాళులర్పించారు. తన బోధనలు, రచనలతో సమాజాన్ని చైతన్య పరిచిన సేవాలాల్ జయంతిని అధికారిక కార్యక్రమంగా నిర్వహిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. శ్రీ సంత్ సేవాలాల్ - మిగతా 3లో




## ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందా

- జైశంకర్ సమాధానం ఏమిటంటే
- భారత్లో ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతోంది
- ప్రజాస్వామ్య దిశపై తాము ఆశాభావంతో జీవిస్తున్నాం
- గత ఏడాది సార్వత్రిక ఎన్నికలు కూడా భారత్లో జరిగాయి
- "మేము చక్కటి జీవినం సాగిస్తున్నాం
- ఓటింగ్ చక్కగా జరుగుతోంది
- ప్రజాస్వామ్యంపై మేము ఆశావాద దిశగా పురోగమిస్తున్నాం

# పవన్ కళ్యాణ్ షష్ట షణ్ముఖ యాత్ర పూర్తి

- షష్ట షణ్ముఖ ఆలయ యాత్ర పూర్తి చేసుకున్న పవన్ కల్యాణ్
- దక్షిణ భారతదేశంలో పవన్ కల్యాణ్ ఆధ్యాత్మిక పర్యటన
- 6 సుప్రసిద్ధ ఆలయాల సందర్శన
- తిరుత్తణి ఆలయ సందర్శనతో పూర్తయిన పవన్ యాత్ర



**అమరావతి:**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ దక్షిణ భారతదేశ ఆధ్యాత్మిక పర్యటన ముగిసింది. తమిళనాడులోని తిరుత్తణి క్షేత్ర సందర్శనతో పవన్ కల్యాణ్ చేపట్టిన షష్ట షణ్ముఖ యాత్ర ముగిసింది. ఈ ఉదయం మధురై జిల్లాలో అళగర్ కొండల్లో కొలువైన అరుల్మిగు సోలైమలై మురుగన్ ఆలయాన్ని పవన్ కళ్యాణ్ సందర్శించారు. ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ దక్షిణ భారత ఆలయాల సందర్శనలో భాగంగా శనివారం ఉదయం తమిళనాడు రాష్ట్రం పాలముదిరచోలైలోని సోలమలై మురుగన్ - మిగతా 3లో

# ముగింపు దశకు మహా కుంభమేళా



- యోగి ఆదిత్యనాథ్కు అఖిలేశ్ యాదవ్ కీలక సూచన
- కుంభమేళాకు తరలి వస్తున్న భక్తకోటి
- కుంభమేళాను మరికొన్ని రోజులు పొడిగించాలన్న అఖిలేశ్ యాదవ్
- గతంలో మహా కుంభమేళా 75 రోజులు ఉండేదన్న మాజీ ముఖ్యమంత్రి

# పులివెందులలో పాగా సాధ్యమేనా

-మొదటిపేజీ తరువాయి

కూటమి ప్రభుత్వం వచ్చాక పులివెందులలో తమ సత్తా చాటే ప్రయత్నం చేస్తోంది. అందులో భాగంగా ముందుకు పులివెందుల మున్సిపల్ పీఠంపై ఫోకస్ పెట్టారు. గత ఎన్నికల్లో 33 కౌన్సిల్ సీట్లను క్లీన్‌స్వీప్ చేసి వైసీపీనే మున్సిపల్ ఛైర్మన్ పదవిని సొంతం చేసుకుంది. ఇప్పుడు పసుపు దళం రచిస్తున్న ప్లాన్‌తో వైసీపీ కంచుకోటలో లీడర్లు ఫ్యాన్ స్విచ్చాప్ చేసి అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. ఈ దెబ్బతో వైసీపీ అయోమయంలో పడుతోంది.ఇప్పుడు ఇద్దరే రాబోయే రోజుల్లో ఎందరో..ఈ డైలాగ్ ఇప్పుడు ఫ్యాన్ పార్టీని కలవరపెడుతోందట. ఓ కౌన్సిలర్ రాజీనామా చేయగా..ఇద్దరు వైసీపీ కౌన్సిలర్లను చేర్చుకుంది టీడీపీ. మరో ఎనిమిది మంది వైసీపీ కౌన్సిలర్లు కూడా తమతో టచ్లో ఉన్నారని చెబుతున్నారు తెలుగు తమ్ముళ్లు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ టికెట్లు ఇస్తామని భరోసా ఇచ్చి మరీ కౌన్సిలర్లను చేర్చుకుంటుందట టీడీపీ. ప్రస్తుత పొలిటికల్ డెవలప్మెంట్స్ చూస్తుంటే పులివెందుల మున్సిపల్ ఛైర్మన్ పీఠంపై టీడీపీ సీరియస్గానే ఫోకస్ పెట్టినట్లు కనిపిస్తోంది.పులివెందులలో జరిగిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో 32 స్థానాలు టీడీపీ కైవసం చేసుకుంది. ఆ నియోజకవర్గంలో టీడీపీకి ఇది అతి పెద్ద చారిత్రాత్మక విజయం. టీడీపీ ఒకటి రెండు సీట్లు గెలిస్తే మహా గొప్ప అన్నట్లుగా ఉండేది. కానీ ఇప్పుడు వార్ వన్ సైడ్ అన్నట్లుగా నీటి సంఘాల ఎన్నికల్లో సత్తా చాటిందిఆ ఫలితాల తర్వాత మంచి ఉపుమీదున్న టీడీపీ.. పులివెందుల మున్సిపాలిటీ పీఠం కోసం ఆపరేషన్ స్పీడప్ చేసింది. దాంతో కంచుకోటను కాపాడుకోవడానికి జగన్ ఏం చేయబోతున్నారన్నది ఇప్పుడు ఇంట్రెస్టింగ్గా మారింది. సొంత ఇలాఖలో మున్సిపల్ పీఠం వదులుకుంటే చాలా నియోజకవర్గాలపై ఇదే ప్రభావం పడే అవకాశం ఉందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు చంద్రబాబు నియోజకవర్గమైన కుప్పం మీద ఫోకస్ చేశారు జగన్. అక్కడ లోకల్ బాడీస్తో పాటు మున్సిపాలిటీల్లో పాగా వేసే ప్రయత్నం చేశారు. భరత్ అనే వైసీపీ నేతను ఎమ్మెల్సీ చేసి ఏకంగా చంద్రబాబును ఓడించేందుకు మాస్టర్ స్కెచ్ వేసి ఫెయిల్ అయింది ఫ్యాన్ పార్టీ అధిష్టానం. అయితే అప్పుడు జగన్ ఫాలో అయిన ప్లాన్నే ఇప్పుడు టీడీపీ ఇంప్లిమెంట్ చేస్తుందన్న టాక్ వినిపిస్తోంది. జగన్ కుప్పం మీద కాన్సంట్రేట్ చేస్తే..టీడీపీ పులివెందుల నియోజకవర్గంలో గేమ్ స్టార్ట్ చేసిందంటున్నారు.వచ్చే ఎన్నికల్లో పులివెందులలో టీడీపీ నుంచి బలమైన అభ్యర్థిని పెట్టి..జగన్కు టఫ్ ఫైట్ ఇవ్వాలనుకుంటోందట టీడీపీ. గెలుపోటములు పక్కన పెడితే వార్ వన్ సైడ్ అన్నట్లుగా ఉండొద్దని వ్యూహాలు రచిస్తోందట. అందుకే బలమైన వైసీపీ నేతలను టీడీపీలో చేర్చుకోవడానికి లోకల్ లీడర్లతో ఆపరేషన్ చేయిస్తోంది. స్థానిక పరిస్థితులపై టీడీపీ అధిష్టానం ఎప్పటికప్పుడు ఆరా తీస్తోందట. అందులో భాగంగానే జగన్కు సన్నిహితులుగా, వైసీపీ బలమైన నేతలుగా ఉన్నవారిని లైన్లో పెట్టి..వరుసగా కండువాలు కప్పే ప్లాన్ చేస్తోందట టీడీపీ.టీడీపీ పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు పులివెందులలో రాజకీయంగా ఎలాంటి పైచేయి సాధించలేకపోయింది. ఆ లోటును ఈ టర్మ్లో తీర్చుకోవాలని భావిస్తోందట సైకిల్ పార్టీ. జగన్ ఆధిపత్యాన్ని దెబ్బకొట్టి..పులివెందులలో టీడీపీ జెండా రెపరెపలాడించాలని ఫిక్స్ అయిందట. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో రాయలసీమలోని 52 సీట్లలో కేవలం ఏడు సీట్లు మాత్రమే గెలుచుకుంది వైసీపీ.వైఎస్సార్ ఫ్యామిలీకి కంచుకోటగా ఉన్న ఉమ్మడి కడప జిల్లాలో 10 సీట్లకు గాను కూటమికి 7 సీట్లు వస్తే వైసీపీ స్థానాలతోనే సరిపెట్టుకుంది. అప్పటి నుంచి రాయలసీమ నాలుగు జిల్లాలపై స్పెషల్ కాన్సంట్రేషన్ పెట్టింది కూటమి సర్కార్. ప్రత్యేక కడప జిల్లాలో జగన్ ఆధిపత్యానికి బ్రేకులు వేసేలా..ఇప్పుడు ఏకంగా పులివెందుల నుంచే యాక్షన్ స్టార్ చేసింది. టీడీపీ వ్యూహాలు ఎంతవరకు ఫలిస్తాయో చూడాలి మరి.రాష్ట్ర పశు సంవర్ధక శాఖ సంచాలకులు డా.టి.దామోదర నాయుడు మాట్లాడుతూ సైబీరియన్ వలస పక్షులు రెట్టల వల్ల రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఈ బర్డ్ ఫ్లూ వ్యాప్తి చెందిందన్నారు. ఆయా ప్రాంతాలను రెడ్ జోన్ లుగా ప్రకటించి వ్యాధి నియంత్రణా చర్యలను తీసుకోవడం జరుగుచున్నదన్నారు. ఇప్పటి వరకూ 14 వేల కోళ్లను కాల్చేయడంతో పాటు 340 గుడ్లనునాశనం చేయడం జరిగిందన్నారు. మరో రెండు మూడు ఫౌల్ట్రీల్లో 1.40 లక్షల కోళ్ల వరకూ ఉన్నాయని, వాటిని కూడా కాల్చేసే చర్యలు చేపట్టినట్టు వివరించారు.

# బాబు డేంజర్ గేమ్.. కంట్రోల్ తప్పిన లోకేష్!



ఎలాగైతేనేం.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన కుమారుడు.. మంత్రి అయిన లోకేష్లు తమ కక్ష తీర్చుకున్నారు. కాకపోతే వారు ధైర్యంగా కాకుండా చాటుమాటు కేసులు పెట్టి ప్రత్యర్థులను దెబ్బతీసే యత్నం చేశారు. గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీని అరెస్టు చేసి జైలుకు పంపించి వారు ఆనందపడుతుండొచ్చు. దావోస్‌లో తాను చెప్పినట్లు రెడ్ బుక్ చాప్టర్ మూడును ప్రయోగించానని లోకేష్ సంతోషపడుతుండొచ్చు. కానీ ఆయన ఒక ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారు.

రాజకీయాలలో ఇది ఏ మాత్రం పనికిరాదు. చంద్రబాబు ఇంతకాలం ఇలాంటి ఆటలు ఎన్ని ఆడినా.. తనకేమీ సంబంధం లేదన్నట్లు నటించేవారు. లోకేష్ అలాకాకుండా పచ్చిగా వ్యవహరిస్తున్నట్లు అనిపిస్తోంది. దీనివల్ల ఆయన భవిష్యత్తులో ఏదైనా ఆపదలో చిక్కుకుంటే తనను తాను రక్షించుకోలేని పరిస్థితి రావచ్చు. ఆ సంగతిని గుర్తు పెట్టుకోవడం మంచిదని హితవు చెప్పినా.. అధికార కైపులో ఉన్న ఆయనకు వినిపించకపోవచ్చు.

రెచ్చగొట్టే మీడియా, భజంత్రీగాళ్ల మాటలు సమ్మగా ఉంటాయి. కాని అవి ఎక్కువకాలం ఉపయోగపడవు. వల్లభనేని వంశీ తప్పు చేశాడా? లేదా? అనేది ఇక్కడ చర్చకాదు. తప్పు చేసి ఉంటే అరెస్టు చేయడం, జైలులో పెట్టడం సాధారణంగా జరిగేవి. కాని అసాధారణమైన రీతిలో ఏపీ పోలీసులు స్పందిస్తున్న తీరు, డీజీపీ స్థాయిలో ఉన్నవారు బాధ్యత లేకుండా ప్రవర్తిస్తున్న వైనం మాత్రం ఏపీ సమాజానికి మంచిది కాదు. ఇలాంటి వాటివల్ల జనంలో ఫ్రస్టేషన్ పెరిగితే అనర్థాలు జరిగే అవకాశం ఉంటుంది. ఆ సంగతిని అంతా గుర్తుంచుకోవాలి.

వంశీ గన్నవరం టీడీపీ ఆఫీస్‌పై దాడి చేయించారన్నది అభియోగం కావొచ్చు. అంతవరకు కేసు పెడితే పెట్టవచ్చు. కాని అంతకుముందు.. ఆ తర్వాత జరిగిన పరిణామాలు ఏమిటి?. వంశీనికాని, గన్నవరం వైఎస్సార్సీపీ కార్యకర్తలను కాని టీడీపీ నేతలు రెచ్చగొట్టారా? లేదా?. వంశీని అనరాని మాటలు అన్నారా? లేదా?. అయినా టీడీపీ ఆఫీస్ పై దాడి చేయాలని ఎవరూ చెప్పరు. అప్పట్లో విజయవాడ నుంచి ఒక టీడీపీ నేత గన్నవరం దండెత్తివెళ్లారా? లేదా?. ఫలితంగా ఉద్రిక్తతలు ఏర్పడ్డాయా? లేదా?. అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను అభ్యంతరకర భాషలో ఆ టీడీపీ నేత దూషించారా? లేదా?. చివరికి ఈ గొడవలు చిలికి, చిలికివానగా మారి వంశీ కుటుంబ సభ్యులను టీడీపీ సోషల్ మీడియాలో అనరాని మాటలతో వేధించారు. ఆ క్రమంలో చంద్రబాబు(%జష్ట్రుఅంతీఝఎబ%) కుటుంబ సభ్యులపై వంశీ అనుచిత వ్యాఖ్యలు చేశారు. అయితే ఆ తర్వాత ఆయన రియలైజ్ అయి క్షమాపణ కూడా చెప్పారు. అయినా టీడీపీ నేతలు ఆయనను వెంటాడుతూనే ఉన్నారు.

ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటంటే.. టీడీపీ ముఖ్యనేతల కుటుంబాలలోని వారిని ఎవరైనా ఏమైనా అంటే గోలగోలగా ప్రచారం చేసే ఆ పార్టీవారు.. ఎదుటివారి కుటుంబాలపై నీచంగా కామెంట్స్ పెడుతుంటారు. టీడీపీ చంద్రబాబు కబ్జాలోకి వచ్చిన తర్వాత ప్రత్యర్థి రాజకీయ పార్టీలవారిని వ్యక్తిగత హననం చేయడం ఒక లక్షణంగా మార్చుకుంది. చంద్రబాబు తాను సత్యసంధుడనైనట్లు, ప్రత్యర్థులు విలువలు లేని వ్యక్తులన్నట్లు మాట్లాడుతూ మీడియాలో వార్తలు వచ్చేలా చేసుకోవడంలో నేర్పరి అని చెప్పాలి.

తొలుత ఆయనే రెచ్చగొడతారు. లేదా ఆయన పార్టీవారితో రెచ్చగొట్టిస్తారు. దానికి ప్రతిస్పందనగా ప్రత్యర్థి పార్టీవారు తీవ్ర స్థాయిలో స్పందిస్తే.. దానినే విస్తారంగా వ్యాప్తి చేసి.. 'చూశారా!నన్ను అంత మాట అన్నారో?' అంటూ సానుభూతి పొందే యత్నం చేస్తుంటారు. దానికి ఈనాడు, ఆంధ్రజ్యోతి వంటి మీడియా తాన అంటే తందానా అంటాయి. గత సీఎం జగన్‌ను చంద్రబాబు కాని, లోకేష్ కాని ఎన్నేసి మాటలు అన్నారు!. 'సైకో' అనే పదంతో మొదలు పెడితే.. అనేక అభ్యంతరకర పదాలు వాడడానికి ఎప్పుడూ వెనుకాడలేదు. అయినా అప్పటి ప్రభుత్వం వారి జోలికి వెళ్లలేదు. నిజానికి ఇప్పుడు జరుగుతున్న పరిణామాలు చూస్తే.. ఆరోజుల్లో రెడ్ బుక్ పేరుతో అనేక చోట్ల పోలీసు అధికారులను, ఆయా నేతలను లోకేష్ బెదిరించిన వైనంపైనే ఎన్నో కేసులు పెట్టి ఉండవచ్చు. కాని అప్పుడు దానికి సంబంధించిన కేసులే పెట్టలేదు. పోలీసు అధికారులు కోర్టులో దీనిపై పిటిషన్ వేసినా అది విచారణకే వచ్చినట్లు లేదు.

కానీ, చంద్రబాబు ప్రభుత్వంలో లోకేష్ పేరుతో సాగుతున్న ఈ అరాచకం ఒక కొత్త ట్రెండ్‌గా మారింది. వచ్చేసారి టీడీపీ ప్రభుత్వం ఓడిపోయి.. వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిందంటే ఇంతకన్నా ఎక్కువగా రెడ్ బుక్ టీడీపీవారికి చుట్టుకుంటుందన్న సంగతి మర్చిపోకూడదు. దీనిని వైఎస్సార్‌సీపీ నేతలు బాహాటంగానే చెబుతున్నారు. వైఎస్సార్‌సీపీ అధినేత జగన్ కూడా ఈ విషయాన్ని స్పష్టంగా చెబుతూ మాస్ వార్నింగ్ ఇస్తున్నారు. అన్యాయంగా ,అక్రమంగా తమ పార్టీవారిని వేధించేవారందరి సంగతి తేల్చుతామని జగన్ చెబుతున్నారు. చట్టబద్ధంగానే చేస్తామని ఆయన కూడా అన్నారు.

చంద్రబాబుకు ఈ విషయాలు తెలియనివి కావు. కాని ఆయన చేతిలో ఏమి ఉన్నట్లు లేదు. లోకేష్ బ్యాచ్ తమ ఇష్టం వచ్చినట్లు చేస్తున్నా.. వారించలేకపోతున్నారు. ఫలితంగా ఆయన కూడా బాధ్యత వహించవలసి వస్తోంది. తద్వారా ఏపీ ఇమేజీనే చంద్రబాబు, లోకేష్‌లు నాశనం చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. పారిశ్రామికవేత్తలను బెదిరిస్తున్నారు. వీరి కక్షలకు తోడు ఎల్లో మీడియా పనిలో పనిగా తమ కక్షలు తీర్చుకుని టీడీపీని మరింత గబ్బు పట్టిస్తోంది. ఎల్లో మీడియా రాసే చెత్త వార్తలకు ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాల్సి వస్తోంది. అందులో వాస్తవం ఉంటే తప్పు లేదు. కాని వారు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని తెలిసినా.. కూటమి ప్రభుత్వం నిస్సహాయంగా ఈనాడు, ఆంధ్రజ్యోతి యాజమాన్యాలు లేదంటే ఆ ప్రతినిధులు ఆడించినట్లు ఆడక తప్పడం లేదు.

వంశీ విషయానికి వస్తే ఆయనపై ఏ కేసు పెట్టాలి. చంద్రబాబు,లోకేష్ లు నిజంగానే తమ మనోభావాలు గాయపడ్డాయని అనుకుంటే తమ కుటుంబంలోని వారిపై చేసిన వ్యాఖ్యల మీద కేసు పెట్టాలి. ఎందుకంటే ఆ పాయింట్‌ను తమ రాజకీయ అవసరాల కోసం అదే పనిగా వాడుకున్నారు కనుక. ఆ క్రమంలో తమ కుటుంబానికి ఇబ్బంది అని తెలిసినా పదే,పదే ప్రచారం చేశారు. అధికారంలోకి వచ్చాక మాత్రం ఆ విషయం జోలికి వెళ్లలేదు. చంద్రబాబు, లోకేష్‌లను ఎవరో ఏదో అన్నారని, తమ మనోభావాలు దెబ్బతిన్నాయని కేసులు పెడుతున్న టీడీపీ కార్యకర్తలకు చంద్రబాబు కుటుంబానికి జరిగిన పరువు నష్టంపై మనోభావాలు దెబ్బతిన్నాయా, లేదా? దీనిపై పోలీసులకు ఎందుకు ఫిర్యాదు చేయలేదు?. నిజంగానే ఆ పాయింట్‌ను పైకి తీసుకువస్తే.. వంశీ కుటుంబ సభ్యులపై టీడీపీవారు చేసిన అసభ్యకర, అసహ్యకర పోస్టింగ్‌లు, మాజీ సీఎం జగన్ కుటుంబంపై పెట్టిన నీచాతినీచ పోస్టింగులు అన్ని జనం దృష్టికి వస్తాయని సందేహించారా?. చంద్రబాబు,లోకేష్ లకు చిత్తశుద్ధి ఉంటే తమ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలపై కేసు పెట్టి ఉండాలి. అలాగే వంశీ కుటుంబంపై చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన కేసు కూడా తీసుకోవాలని చెప్పగలగాలి. ఆ పని చేయకుండా ఏదో ఒక పిచ్చి కేసులో వంశిని ఇరికించాలని చూడడం పిరికితనంగా కనిపిస్తుంది.

టీడీపీ ఆఫీస్(%ణఖా ాటటఱఎవ%) పై దాడి కేసులో వంశీ ముందస్తు బెయిల్ తెచ్చుకున్నారు. ఆ మీదట కారణం ఏమైనా కాని దాడి కేసు ఫిర్యాదుదారు అసలు తనకు సంబంధం లేదని, తనను ఎవరూ దూషించలేదని కోర్టులో అఫిడవిట్ వేయడంతో ప్రభుత్వం పరువు పోయింది. నిజానికి చాలా కేసులలో రెడ్ బుక్ ఆదేశాల ప్రకారం ఎవరో ఒకరితో బలవంతంగా కేసులు పెట్టించి విపక్షంవారిని అరెస్టులు చేస్తుంటారు. ఈ కేసులో ఫిర్యాదుదారు ఎదురుతిరిగారు. దానిని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు-లోకేష్ రెడ్‌బుక్ సర్కార్ హుటాహుటిన పోలీసులపై గుడ్లురిమి, ఫిర్యాదుదారు సోదరుడు ఒకరిని పట్టుకుని వంశీపై కిడ్నాప్ తదితర కేసులు పెట్టించి ఆగమేఘాలపై అరెస్టు చేసింది. తద్వారా తన అహాన్ని లోకేష్ తీర్చుకుని ఉండవచ్చు. కాని అది చట్టబద్ధంగా చేయాలి తప్ప మొరటుగా ఇలా చేస్తే అది ఫ్యాక్షన్ రాజకీయంగా మారుతుంది. రాయలసీమలోనే ఈ తరహా ఫ్యాక్షన్ రాజకీయం ఉంటుందని అనుకుంటారు. కాని దానిని ప్రభుత్వమే కృష్ణా జిల్లాకు కూడా తీసుకు వచ్చినట్లు విమర్శలు వస్తున్నాయి.

వంశీపై 16 క్రిమినల్ కేసులు ఉన్నాయని రిమాండ్ రిపోర్టులో రాశారట. 2019 ఎన్నికలలో టీడీపీ ప్రభుత్వ ఓటమి వరకు ఆయన ఆ పార్టీ తరపునే పని చేశారు కదా!. ఒకసారి ఎంపీగా పోటీచేసి ఓడిపోయినా.. తదుపరి రెండుసార్లు ఎమ్మెల్యేగా టీడీపీ పక్షాన గెలిచారు కదా?. మరి అన్ని కేసుల వ్యక్తిని ఎందుకు టీడీపీ ప్రోత్సహించింది?.. అంటే దానికి జవాబు ఉండదు. టీడీపీ నేతలు కొందరు ఆయనను పశువు అని, అదని తిడుతున్నారు. మరి అదే నిజమైతే ఆ పశువుతో పాటు సుమారు రెండు దశాబ్దాలు కలిసి నడిచినవారు ఏమవుతారు!. అసలు దాడి కేసు ఏమిటి?. ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టడం ఏమిటి?ఈ చట్టం కింద అయితే వెంటనే బెయిల్ రాకుండా చేయవచ్చన్నది వ్యూహం. ఇందుకోసం పనికట్టుకుని ఆ వర్గానికి చెందినవారిని తీసుకు వచ్చి కేసులు పెట్టిస్తున్నారన్న అభిప్రాయం ఉంది.

ప్రస్తుతం అధికారం ఉంది కనుక టీడీపీ-జనసేన కూటమికి నేతలు ఎన్ని అరాచకాలు చేసినా పోలీసులు కేసులు పెట్టకపోవచ్చు. కానీ అది పోయిన రోజు వారిపై కూడా ఇలాంటి కేసులు వచ్చే అవకాశం ఉంటుంది కదా!. పోలీసులు తన పట్ల అనుచితంగా వ్యవహరించారని, వారి నుంచి తనకు ప్రాణ హాని ఉందని వంశీ మెజిస్ట్రేట్‌కు ఫిర్యాదు చేశారు. దానిపై కోర్టువారు ఎలా స్పందిస్తారో తెలియదు. ఏది ఏమైనా వంశీని ఇప్పుడు అరెస్టు చేసినా.. రేపు కొడాలి నాని ,పేర్ని నాని వంటివారిపై రెడ్ బుక్ ప్రయోగించినా అది తాత్కాలికమే అవుతుంది. మరి జగన్ ప్రభుత్వం(%ఝస్త్రుఅ +శీజవతీఅఎవత్%) కూడా టీడీపీ నేతలపై కేసులు పెట్టింది కదా? అని అనవచ్చు. వాటిలో మెజార్టీ కేసులు పూర్తి ఆధారాలతో పెట్టినవే. దర్యాప్తులో వాస్తవం అని తేలిన తర్వాతే ఆ కేసులు పెట్టారు. ఉదాహరణకు స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబును అరెస్టు చేశారు. ప్రభుత్వ నిధులు అక్రమ మార్గాల ద్వారా టిడిపి ఆఫీస్ అక్కౌంట్ కు చేరాయని సిఐడి విచారణలో తేలిందా?లేదా?. ఆ విషయంపై ఇంతవరకు టీడీపీ సమాధానం ఎందుకు ఇవ్వలేదు. ఆ మాటకు వస్తే 2019లో టీడీపీ ప్రభుత్వం ఓడిపోయిన తర్వాత చంద్రబాబు పీఎస్ ఇంటిపై ఆదాయపన్ను శాఖ అధికారులు దాడి చేసి.. రూ.2 వేల కోట్ల అక్రమాలు జరిగాయని ప్రకటించిందా? లేదా?. దానిపై ఇంతవరకు నోరు తెరిచారా?. అలాగే రాజధానికి సంబంధించిన అనేక కేసులలో సాక్ష్యాలు సేకరించడానికే కొన్ని సంవత్సరాలు తీసుకున్నారు. ఆ తర్వాతే చర్యలు చేపట్టారు. అంతే తప్ప ఫిర్యాదు వచ్చిన వెంటనే ఎవరినిపడితే వారిని అరెస్టు చేయలేదు. అయినా ఆ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారే. ఇప్పుడు అసలు వాస్తవాలు,విచారణలతో నిమిత్తం లేకుండా.. ఏదో రకంగా కేసులు పెట్టడం, విధ్వంసాలకు పాల్పడడం, వేధింపులకు గురి చేయడం నిత్యకృత్యంగా మార్చుకున్నారే. పైగా రెడ్ బుక్ చాప్టర్ 3 ప్రారంభించామని ఏ మాత్రం భీతి లేకుండా చెప్పుకున్నారే!. ఇదేనా ప్రజాస్వామ్యం. సూపర్ సిక్స్,ఇతర హామీలు నెరవేర్చలేక.. ఇలాంటి రాజకీయాలు చేయడం శోచనీయం. అసలు పని మానేసి ప్రభుత్వం ఈ విధంగా రాజకీయ రాక్షసపాలన సాగిస్తే ఏదో ఒక రోజు అదేవారి

## అధికారంలో ఉన్నప్పుడు రెచ్చిపోయారు

-మొదటిపేజీ తరువాయి

మంత్రి లోకేశ్ అన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు ప్రతిపక్ష నేతలు, ప్రజా నాయకులు వెళితే వారిని ఇబ్బందులకు గురి చేసి వేధించారని ఆగ్రహించారు.

అప్పటి ప్రతిపక్ష నేతైన చంద్రబాబు నాయుడిని సైతం బయటకు రానివ్వకుండా ఇంటి గేట్లను తాళ్లతో కట్టారని ఆరోపించారు. ప్రెస్ మీట్ పెట్టి వైసీపీ ప్రభుత్వాన్ని, జగన్ మోహన్ రెడ్డిని ప్రశ్నిస్తే కేసులు పెట్టారని మండిపడ్డారు. జగన్ సర్కార్‌లో మంగళగిరి, గన్నవరం టీడీపీ కార్యాలయాలపై దాడులు చేశారని ఆగ్రహించారు. ఓ ఎస్సీ వ్యక్తిని కిడ్నాప్ చేసి కేసు విత్ డ్రా చేయించిన వ్యక్తి మాజీ ఎమ్మెల్యే వంశీ అని లోకేశ్ మండిపడ్డారు. కిడ్నాప్ కేసు.. వల్లభనేని వంశీని జైలుకు పంపిందని చెప్పుకొచ్చారు. అన్ని విషయాలూ త్వరలో బయటకు వస్తాయని, న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజలు, టీడీపీ కార్యకర్తలను వైసీపీ నేతలు, అధికారులు ఇబ్బంది పెట్టారని, వాళ్లపైనా న్యాయపరమైన చర్యలు ఉంటాయని మంత్రి హామీ ఇచ్చారు. ఇదే విషయాన్ని యువగళం సందర్భంగా 90 బహిరంగ సభల్లో రెడ్ బుక్ గురించి చెప్పినట్లు మంత్రి లోకేశ్ తెలిపారు.

కాగా, గన్నవరం టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో డీటీపీ ఆపరేషన్ సత్యవర్ధన్.. పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసును వెనక్కి తీసుకోవాలని వైసీపీ నేత వల్లభనేని వంశీ అతని అనుచరులు సత్యవర్ధన్‌ను కిడ్నాప్ చేశారని ఆరోపణలు వచ్చాయి. కిడ్నాప్ ఘటనపై కేసు నమోదు చేసిన విజయవాడ పోలీసులు ఐదుగురిని అరెస్టు చేశారు. వల్లభనేని వంశీ, ఎలినేని రామకృష్ణ, లక్ష్మీపతి, వంశీబాబు, గంటా వీర్రాజును అరెస్టు కాగా.. వీరంతా ప్రస్తుతం రిమాండ్ ఖైదీలుగా జిల్లా జైలులో ఉన్నారు. మరోవైపు ఈ కేసులో నిందితులుగా ఉన్న మరో 12 మంది కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

లోకేశ్ ను కలిసిన వెటర్నరీ విద్యార్థులు

కాగా, వెటర్నరీ విద్యార్థులు ఇవాళ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ను కలిశారు. వారి సమస్యలను లోకేశ్ సానుకూల ధోరణితో విన్నారు. ఎన్టీఆర్ వర్సిటీ వెటర్నరీ విద్యార్థులు స్టయిఫండ్ పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఎంబీబీఎస్ విద్యార్థులకు సమానంగా స్టయిఫండ్ ఇవ్వాలని కోరారు. వెటర్నరీ విద్యార్థుల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తానని లోకేశ్ ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

## పవన్ కళ్యాణ్ షష్ఠ షణ్ముఖ యాత్ర పూర్తి



-మొదటిపేజీ తరువాయి

ఆలయంను దర్శించుకున్నారు. కుమారుడు అకీరానందన్ తో కలిసి ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలో జరుగుతున్న స్కంద షష్టి కవచం, తిరుప్పుకల్ పారాయణంలో ఎంతో భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. పవన్ కళ్యాణ్ వెంట అకీరా నందన్, టీటీడీ బోర్డు సభ్యుడు శ్రీ ఆనంద్ సాయి ఉన్నారు.

**తిరుత్తణి దర్శనంతో యాత్ర పూర్తి**

మురుగన్ దర్శనం అనంతరం పవన్ కళ్యాణ్ ఆలయ ఆవరణలో మీడియాతో మాట్లాడారు. షష్ఠ షణ్ముఖ యాత్రలో భాగంగా ఇప్పటివరకు అయిదు సుబ్రహ్మణ్య స్వామి వారి దేవాలయాల దర్శనం పూర్తయిందని, తిరుత్తణిలోని శ్రీ సుబ్రహ్మణ్య స్వామి వారి క్షేత్ర సందర్శనతో షణ్ముఖ యాత్ర పూర్తవుతుందని చెప్పారు.

**పారిశుద్ధ్య కార్మికులతో కాసేపు...**

మురుగన్ దర్శనం అనంతరం బయలుదేరిన పవన్ కళ్యాణ్ ఆలయ పారిశుధ్య కార్మికులను చూసి తన కాన్వాయ్ ను ఆపి వారితో కాసేపు ముచ్చటించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వారితో సెల్ఫీలు దిగి ఆర్థిక సాయం అందించారు. అంతకుముందు తమిళనాడు పర్యటనలో మధుర మీనాక్షి అమ్మవారిని, సోమసుందరేశ్వరుడిని దర్శించుకుని చీరసారెలు, ఫల పుష్పాలు సమర్పించారు. సనాతన ధర్మ పరిరక్షణలో భాగంగా దక్షిణ భారత దేశంలోని ఆలయాల సందర్శన చేపట్టిక పవన్ కల్యాణ్ కేరళలోని ఆలయాలను సందర్శన అనంతరం తమిళనాడులోని ఆలయాలను పవన్ సందర్శించారు. తమిళనాడులోని పళని మురుగన్ ఆలయాన్ని, తిరుప్పరకుంద్రంలో ఉన్న శ్రీ మురుగన్ స్వామి ఆలయాన్ని, వేద పాఠశాలను సందర్శించారు. తమిళనాడులోని తంజావూరు, కుంభకోణం, తిరుచ్చెందూర్ ఆలయాలను సందర్శించారు.

## గిరిజన చట్టాలను కాపాడతాం



-మొదటిపేజీ తరువాయి

మహారాజ్ 288వ జయంతిని మనం ఘనంగా జరుపుకుంటున్నాం. 288 ఏళ్ల క్రితం పుట్టిన భారతీయ సామాజిక మత సంస్కర్త, బంజారాల ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ తన బోధనలతో ఈ ప్రపంచానికి దశ దిశా నిర్దేశించారు. బంజారా గ్రామాల్లో ప్రజలు ఆయన్ను నిత్యం గుర్తుచేసుకుని పూజిస్తారు. మనది పుణ్యభూమి. ఎందరో మహానుభావులు ఈ తెలుగునేలపై పుట్టారు. 1739, ఫిబ్రవరి 15న వెనుకబడిన అనంతపురం జిల్లా గుత్తి మండలం రామ్ జీ నాయక్ తాండాలో భీమా నాయక్ , ధర్మణి మాత దంపతులకు సేవాలాల్ జన్మించారు. పేద కుటుంబంలో పుట్టిన వ్యక్తి ప్రజలను ఎంతలా ప్రభావితం చేస్తారు, వారు అవలంభించిన సిద్ధాంతాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా ఎలా నిలిచిపోతాయి అనే దానికి సేవాలాల్ నిదర్శనం. ఆ మహనీయుని స్ఫూర్తిని భావితరాలకు అందించాలనే ఉద్దేశంతోనే ఆయన జయంతిని రాష్ట్ర కార్యక్రమంగా నిర్వహిస్తున్నాం. ఆయన పుట్టిన గ్రామంలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు రూ. 50 లక్షలు విడుదల చేయాల్సిందిగా ఆదేశించాము. అమ్మ భవానిని తన గురువు, మార్గదర్శకురాలిగా స్వీకరించి, అన్ని విద్యలు నేర్చుకుని ప్రజలకు ఎనలేని సేవలు అందించారు సేవాలాల్. 300 ఏళ్లకంటే ముందే మూఢ నమ్మకాలను రూపు మాపేందుకు ఎంతో కృషి చేశారు. సాక్షాత్తు అమ్మవారిని పూజించాలని ఫలితం ఆశించవద్దని బంజారాలకు చెప్పారు. హింస మహా పాపమని అహింసా మార్గానికి కట్టుబడి ఉండాలని సేవాలాల్ సిద్ధాంతాలు చెబుతున్నాయి. మహాత్ముని కంటే ముందే సేవాలాల్ అహింసా మార్గాన్ని బోధించారు. వాటిని గాంధీజీ సహా ఎందరో మహానుభావులు ఆచరించి దేశానికి విముక్తి కలిగించారు. సేవాలాల్ వంటి మహనీయుల స్ఫూర్తితో అందరి మనోభావాలు కాపాడుతూనే సమాజహితం కోసం పనిచేస్తున్నాము. బంజారాలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, అందుకు తగిన సహాయ, సహకారాలు అందిస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం



## అన్నక్యాంటీన్‌ను పరిశీలించిన సీడీఎంఏ సంపత్ కుమార్

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

ఒంగోలులోని కర్నూల్ రోడ్ లోని పవర్ ఆఫీస్ వద్ద ఉన్న అన్నా క్యాంటీన్‌ను సీడీఎంఏ సంపత్ కుమార్ సందర్శించారు.. అల్పాహారం రుచి చూసి, అక్కడి వారితో ఆహారం నాణ్యత గురించి, రుచి గురించి అడిగి తెలుసుకున్నారు. కాంటీన్ సిబ్బంది జీతాలు సరిగా అందుతున్నాయోలేదో అడిగి తెలుసుకున్నారు. (తరువాయి 4లో...)

# రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మారుద్దాం






స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేయించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

నాతో కలిసి రండి రాష్ట్రాన్ని స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్‌గా మారుద్దాం

పరిసరాల పరిశుభ్రత కోసం...

నెలలో ఒకరోజు కేటాయించాలని ప్రజలకు సీఎం పిలుపు

ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదు

అక్టోబర్ 2 నాటికి రాష్ట్రంలో చెత్తంతా క్లియర్

కందుకూరులో స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 15)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామని, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని సీఎం నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. నెల్లూరు జిల్లా కందుకూరులో చంద్రబాబు శనివారం పర్యటించారు. కందుకూరు మున్సిపాలిటీ పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. దూబగుంట వద్ద మెటీరియల్ రికవరీ ఫెసిలిటీ సెంటర్‌ను ప్రారంభించిన సీఎం, గ్రామస్థులతో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కందుకూరు వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో స్టాళ్లను పరిశీలించిన సీఎం, స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ వేస్ట్ టు వెల్త్ అనేది తన నినాదమని అన్నారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రస్తుతం క్రిమిసంహారక మందులు వాడిన ఆహారం తింటూ రోగాల బారిన పడుతున్నారని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతామని ప్రజలతో సీఎం చంద్రబాబు ప్రతిజ్ఞ చేయించారు.

**నెలలో ఒక్కరోజు కేటాయించండి :** స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్రలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ చంద్రబాబు అభినందనలు తెలిపారు. పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. ఏపీని స్వచ్ఛాంధ్రగా చేయాలని సంకల్పించామన్న సీఎం, పరిసరాలు శుభ్రంగా ఉంచేందుకు నెలలో ఒక్కరోజు కేటాయించాలని కోరారు. ప్రజలు మంచిగా ఆలోచిస్తే రాష్ట్రానికి తిరుగులేదని స్పష్టం చేశారు. నేరస్తుల పట్ల కఠినంగా ఉంటామని, ఎవరైనా ఆడబిడ్డల జోలికి వస్తే వదిలిపెట్టమని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి హెచ్చరించారు. గంజాయి ఉత్పత్తి చేస్తే ఉపేక్షించేది లేదని తేల్చిచెప్పారు. పట్టణాల్లో 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్త పేరుకుపోయిందని, అక్టోబర్ 2 నాటికి చెత్త తొలగించే బాధ్యతను మున్సిపల్‌శాఖకు అప్పగించామని గుర్తు చేశారు. చెత్తను పునర్వినియోగం చేసేందుకు కృషి చేస్తున్నామన్న చంద్రబాబు, చెత్త నుంచి సంపద సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం పెంపునకు యత్నిస్తున్నామని చెప్పారు. ప్రతినెల పేదల సేవలో ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని చంద్రబాబు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నా 64 లక్షల మందికి పింఛన్ ఇస్తున్నామన్న సీఎం, ఏడాదికి రూ.33 వేల కోట్లు పింఛన్ల (తరువాయి 4లో...)







# వైసీపీకి ఓటు అడిగే హక్కు లేదు

ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ఒక్క మంచి పని చేయలేదు

ఉపాధ్యాయులకు బార్‌లు, బాత్‌రూంల వద్ద విధులు సిగ్గు చేటు

64 లక్షల మందికి..రూ.33 వేల కోట్లు పెన్షన్ పంపిణీ

ఏడు నెలల్లో జరిగిన అభివృద్ధి చెప్పండి

కూటమి అభ్యర్థికి ఓటేయమని ధైర్యంగా అడగండి

ఐదేళ్లుగా పట్టభద్రులకు ఉద్యోగాలు లేవు

జగన్ ట్రాప్‌లో ఎవరూ పడొద్దు

ఎమ్మెల్సీ ఎన్నికల సమీక్ష సమావేశంలో పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, అమరావతి, ఫిబ్రవరి 15)

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయమని పట్టభద్రులను, ఉపాధ్యాయులను అడిగే హక్కు వైఎస్సార్ సీపీకి లేదని పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో తాడేపల్లిగూడెం, తణుకుల్లో పశ్చిమ గోదావరి జిల్లా ఇన్ఛార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆధ్వర్యంలో శనివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు పలు అంశాలపై కూటమి నేతలకు మంత్రి అవగాహన కల్పించారు. కూటమి అభ్యర్థులను అత్యధిక మెజారిటీ గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి చేసిన మంచి పని ఒక్కటి కూడా లేదన్నారు. అన్ని వ్యవస్థల్ని సర్వ నాశనం చేసి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశాడని దుయ్యబట్టారు. ఎంతో పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న వారితో బార్ లు, బాత్రూముల దగ్గర విధులు చేయించి పవిత్రమైన వృత్తికి కళంకం తెచ్చారని, గురువులను మానసిక క్షోభకు గురి చేశారని మంత్రి మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన అన్ని హామీల అమలుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు. చెప్పినవన్నీ (తరువాయి 4లో...)

## ఎంఆర్ఎఫ్ సెంటర్‌ను బటన్ నొక్కి ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ఇంకుడుగుంతలు పరిశీలన

ఏమ్మా ! చెత్తను సరిగా వేరు చేస్తున్నారా ? అందరూ ఇంకుడుగుంతలు కట్టుకోండి....

దూబగుంటలో మహిళలతో చంద్రన్న మాటామంతి




## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా పద్ధతులు పాటించాలి

జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా పద్ధతులు పాటించాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా అన్నారు. శనివారం ఒంగోలులోని రవాణాశాఖ జిల్లా కార్యాలయంలో (తరువాయి 4లో...)

# రాష్ట్రాన్ని స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా మారుద్దాం


























రూపంలో ఇస్తున్నామని వెల్లడించారు. ఇబ్బందుల్లో ఉన్న వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ప్రజల్లో ఉత్సాహం చూస్తే తనకు ఎక్కడ లేని ధైర్యం వస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. ప్రజలకు సేవలు అందించడమే తన లక్ష్యమని అన్నారు. గత ప్రభుత్వం రూ.10 లక్షల కోట్ల అప్పు చేసిందని, వాటికి అసలు, వడ్డీలు కట్టాలని తెలిపారు. అప్పులు చెల్లించాలని కొందరు ప్రభుత్వ కార్యాలయాలకు వస్తున్నారన్న చంద్రబాబు, తమ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే అభివృద్ధిని పరుగులు పెట్టించామని చెప్పారు. సంక్షేమాన్ని పరుగులు పెట్టించాలనే సంకల్పం ఉన్నా ఖజానా ఖాళీగా ఉందని అన్నారు. గత ప్రభుత్వం రోడ్లపై ఉన్న గుంతలు పూడ్చేందుకు మట్టి కూడా వేయలేదని చంద్రబాబు మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే రోడ్ల మరమ్మతులకు రూ.1600 కోట్లు కేటాయించామని గుర్తు చేశారు. సంక్షేమ పథకాల అమలుపై ప్రజల అభిప్రాయం సేకరిస్తున్నామని, వినూత్నమైన ఆలో చనలతో ప్రభుత్వం ముందుకెళ్తుందని తెలిపారు. తొలుత కందుకూరు చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మంత్రులు పొంగురూ నారాయణ, డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, స్థానిక ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్, కావలి శాసనసభ్యులు దగుమాటి కృష్ణారెడ్డి, చీరాల ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య, సంతనూతలపాడు శాసనసభ్యులు విజయ్ కుమార్, టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ, మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, దివి శివరాం, పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, నేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, లింగసముద్రం మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, ఉలవపాడు మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు హెలిప్యాడ్ వద్ద ఘన స్వాగతం పలికారు.

## ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా పద్ధతులు పాటించాలి




జరిగిన "జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల" ముగింపు సభలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎక్కువ మంది నిర్లక్ష్యం, ఓవర్ కాన్ఫిడెన్స్ కారణంగా రోడ్డు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతినెలా జిల్లా రహదారి భద్రతా కమిటి సమావేశం జరుగుతుందని, ఇందులో చర్చించిన అంశాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. శాఖాపరమైన నిర్లక్ష్యం కారణంగా జిల్లాలో ఎక్కడా రోడ్డు ప్రమాదాలు జరగకూడదన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండాలంటే ప్రజల్లో మార్పు రావాలన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ప్రాణం ఎంతో విలువైనదని, ఆ ప్రాణం కూడా మన చేతుల్లోనే ఉందన్నారు. వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. త్వరగా వెళ్ళాలనే ఆలోచనలో ప్రయాణికులు, ఆదాయం చూసుకునే ఆటో డ్రైవర్లు ప్రమాదాలు కొని తెచ్చుకుంటున్నారని తెలిపారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మేయర్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉప రవాణ కమిషనర్ సుశీల, ఆర్అండ్‌బి, నేషనల్ హైవే శాఖల అధికారులు పాల్గొన్నారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి జిల్లా కలెక్టర్, మేయర్ బహుమతులు అందజేశారు.

## అన్నక్యాంటీన్‌ను పరిశీలించిన సీడీఎంఏ సంపత్ కుమార్

క్యాంటీన్ నిర్వహణ పై సంతృప్తి వ్యక్తం చేసారు, ఆయనతోపాటు ఒంగోలు నగర కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు తదితర సిబ్బంది ఉన్నారు.



## వైసీపీకి ఓటు అడిగే హక్కు లేదు

చేస్తామని, చేయలేని పనులను ఎప్పుడూ కూటమి చెప్పదని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. పెన్షన్ వెయ్యి పెంచడానికి జగన్ కు ఐదేళ్లు పట్టిందని ఎద్దేవా చేసిన ఆయన కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒక్క సంతకంతో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుది అన్నారు. గత ఐదేళ్లలో జగన్‌రెడ్డి రోడ్ల నిర్వహణకు ఒక్క రూపాయి ఖర్చు చేయకపోవడంతో.. రోడ్ల పరిస్థితి ఎంత దారుణంగా ఉందో పక్క రాష్ట్రాల రాజకీయ నాయకులు కూడా చర్చించుకున్న విషయాన్ని గొట్టిపాటి గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత యుద్ధ ప్రాతిపదికన రూ.వెయ్యి కోట్లతో రాష్ట్రంలో రహదారులకు మరమత్తులు చేశామని తెలిపారు. అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచిత గ్యాస్ అందిస్తున్నామన్నారు. అదే విధంగా ఎమ్మెల్సీ ఎన్నికలు పూర్తవ్వగానే డిఎస్సీతో 17,500పైగా టీచర్ పోస్టుల భర్తీతో పాటు తల్లికి వందనం, అన్నదాత సుఖీభవను కూడా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఐదేళ్ల వైసీపీ పాలనతో ఆర్థిక వ్యవస్థ ప్రతికూలంగా ఉన్నా... కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుందని తెలిపారు.

**ఏడు నెలల అభివృద్ధి చెప్పి... విద్యావంతులను ఓటు అడగండి..**

ఐదేళ్లు జగన్ విధ్వంసంతో నాశనమైన వ్యవస్థలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో.. ముఖ్యమంత్రి చంద్రబాబు గాడిలో పెడుతున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వివరించారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టామని వాటిని వివరించి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు అడగాలన్నారు. కూటమి అభ్యర్థి రాజశేఖర్ అన్ని ప్రాంతాలకూ వెళ్లలేడని.. కూటమి నేతల్లో విద్యావంతులైన పట్టభద్రుల ఓటర్లను ఒక్కొక్కరినీ కనీసం మూడు నాలుగు సార్లు కలిసి ఓటు వేయమని ధైర్యంగా అడగాలని తెలిపారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో నిరుద్యోగులకు.. ఒక్క ఉద్యోగాన్నీ ఇవ్వకపోగా... పెట్టుబడులతో రాష్ట్రానికి వచ్చిన అనేక పెద్ద పెద్ద సంస్థలను వేధింపులతో బయటకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓటు అడిగే హక్కు కేవలం కూటమి అభ్యర్థికే ఉందన్నారు. ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల కాలంలోనే.. ప్రతిపక్ష వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని, విద్యావంతులైన పట్టభద్రులు, ఉపాధ్యాయులు జగన్ ట్రాప్ లో పడొద్దని మంత్రి గొట్టపాటి హితవు పలికారు.

**దైవ సమానులైన గురువులను అవమానించిన జగన్..**

వైసీపీ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి దైవ సమానులైన ఉపాధ్యాయులను తీవ్రంగా అవమానించారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గురువులను బోధన నుంచి దూరం చేసి... బార్లు, మరుగుదొడ్ల వద్ద విధులు చేయించిన దుర్మార్గుడు జగన్ అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేస్తున్నామని పేర్కొన్నారు. ఉపాధ్యాయులను కేవలం విద్యా బోధనకు మాత్రమే పరిమితం చేస్తున్నామని తెలిపారు. మంత్రి లోకేష్ సారధ్యంలో అమలు చేస్తున్న సంస్కరణల వలన.., పేదలకు మరింత మెరుగైన విద్య అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. జీవోల పేరుతో వైసీపీ చేస్తున్న అనవసర రాద్ధాంతమంతా రాజకీయ ప్రయోజనాల కోసమేనని ఆయన తేల్చి చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించి మరింత మెరుగైన వసతులు కల్పిస్తామని వెల్లడించారు.

**ఓటు వేయడంలో అవగాహన కల్పించండి....**

సాధారణ ఎన్నికల కంటే భిన్నంగా ఉండే ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు సంబంధించి ఓటర్లకు అవగాహన కల్పించాలని కూటమి నేతలకు మంత్రి గొట్టపాటి దిశా నిర్దేశం చేశారు. ఒక్క ఓటు కూడా వృధా కాకుండా చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పోలింగ్ కేంద్రంలో ఇచ్చే పెన్నుతోనే ఒక నిలువు గీత పెట్టాలని, ఫోల్డింగ్ విషయంలోనూ జాగ్రత్తలు పాటించేలా చూడాలన్నారు. అదే విధంగా రెండో ప్రాధాన్యతా ఓటు విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. రెండో ఓటు ఎవరైనా వేయమని అడిగానా ఎవరికీ వేయవద్దని ఓటర్లకు తెలిసేలా ప్రచారం చేయాలని కూటమి నేతలకు మంత్రి గొట్టిపాటి సూచించారు. తన శాఖకు సంబంధించి సమస్యలు ఏవైనా ఉంటే పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ, ఉప సభాపతి రఘురామకృష్ణం రాజు, ఎమ్మెల్యే రాధాకృష్ణ, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఎంఆర్ఎఫ్ సెంటర్‌ను బటన్ నొక్కి ప్రారంభించిన సీఎం చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, ఫిబ్రవరి 15)

స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు శనివారం కందుకూరుకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మున్సిపాలిటీ పరిధిలోని దూబగుంటలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కండి మినరల్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ సహకారంతో దూబగుంట వద్ద 45 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేసిన మెటీరియల్ రీసైక్లింగ్ ఫెసిలిటీ సెంటర్ ను ఆయన ప్రారంభించారు. యంత్ర పనితీరును నిశితంగా పరిశీలించి సిబ్బంది నుండి వివరాలు సేకరించారు. ఈ సెంటర్ ద్వారా రోజుకు 25 టన్నుల వ్యర్థాలను వేరుచేసి పునర్వినియోగం చేసే అవకాశం ఉన్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. అనంతరం దూబగుంట గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిశీలించారు. భీమని హరికృష్ణ ఇంటిలో ఇంకుడుగుంతను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. గొర్రెపాటి సుశీల ఇంటి వద్ద ఆగి తడి చెత్త, పొడి చెత్త వేరుగా సేకరిస్తున్నారా అని అడిగారు. బెల్లంకొండ వెంకటేశ్వర్లును పరామర్శించారు. పెన్షన్ అందుతుందా పెద్దాయనా అంటూ ప్రేమగా పలకరించగా, పింఛన్ వస్తుందని వెంకటేశ్వర్లు బదులిచ్చారు. అక్కడున్న గ్రామస్తులతోనూ ముఖ్యమంత్రి ఆప్యాయంగా మాట్లాడారు. ఈ క్రమంలో బెల్లంకొండ అనసూయమ్మ సేంద్రీయ పద్ధతిలో సాగుచేసిన అరటిపండ్ల గెలను ముఖ్యమంత్రికి బహూకరించగా, ఆయన సంతోషంగా స్వీకరించారు. అనంతరం దూబగుంట కుంట వద్ద ప్లాంటేషన్‌ను పరిశీలించి గ్రామ మహిళలు ఆత్తింటి గోవర్ధిని, సుమలత, రమాదేవి, వీణ, భారతిలతో ముఖ్యమంత్రి ముచ్చటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని బాలికలు ముఖ్యమంత్రితో సెల్ఫీలు దిగడానికి పోటీపడగా, ఆయన వారందరితో ఓపికగా ఫోటోలు దిగారు. ముఖ్యమంత్రి వెంట రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, స్థానిక శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్, దగుమాటి కృష్ణారెడ్డి, విజయ్ కుమార్, కందుల నారాయణరెడ్డి, కాకర్ల సురేష్, ఎం ఎం కొండయ్య, ఉగ్ర నరసింహారెడ్డి జిల్లా కలెక్టర్ ఆనంద్, ఎస్పీ కృష్ణ కాంత్, సి డి యం ఎ సంపత్ కుమార్, నెల్లూరు మున్సిపల్ కమిషనర్ సూర్య తేజ, కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ, ఇతర ఉన్నతాధికారులు తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.







## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే తాటిపర్తి

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 15)

మండలంలోని మద్దెల కట్ట గ్రామంలో వెలసిన శ్రీ నాగులస్వామి ఉరుసు తిరుణాల కార్యక్రమానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై నాగుల పుట్ట స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మద్దలకట్ట పంచాయతీలోని చాట్లమడ గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్త గుంటూరు వారి వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం గ్రామంలో ఉన్న నీటి సమస్యలు అడిగి తెలుసుకుని ఎస్సీ పాలెం వాసులకు నీటి ట్యాంకి ఏర్పాటు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి మండల సీనియర్ నాయకులు సేనా రెడ్డి. మండల ఉపాధ్యక్షుడు సర్పంచి తోకల ఆవుల యాదవ్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు, సర్పంచి వెన్న శివ కృష్ణారెడ్డి, జిల్లా ఇంటిలిజెంట్ ఫోరం అధ్యక్షుడు సర్పంచి అంగీక ఆదినారాయణ యాదవ్, వైస్ ఎంపీపీ గుండారెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి, మద్దలకట్ట వైఎస్ఆర్సిపి నాయకులు సత్యంరెడ్డి, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# వ్యాసరచన పోటీల విజేతలు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భాన్ని పురస్కరించుకొని కళామిత్రమండలి (తెలుగు లోగిలి) సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం వివిధ పాఠశాలలలో "తెలుగు భాష గొప్పతనం-విశిష్టత" అనే అంశం పై వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు సంస్థ జాతీయ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నూనె అంకమ్మరావు, సింహాద్రి జ్యోతిర్మయిలు ఒక ప్రకటనలో తెలిపారు. ఆ పోటీలలో విజేతలుగా గెలుపొందిన వారి వివరాలను వెల్లడించారు. నారాయణ పబ్లిక్ స్కూల్లో టిఎస్‌జి పరమేశ్వరి (8వ తరగతి), సయ్యద్ రైజూల్ ఇస్లాం (9వ తరగతి), బి వి అభినవ కృష్ణ (8 తరగతి)లు వరుసగా ప్రథమ, ద్వితీయ తృతీయ స్థానాల్లో, శ్రీ గాయత్రి గ్రామర్ స్కూల్ నుంచి యల్ మైథిలి (9), వై ప్రవల్లిక (7), యం లక్ష్మీ ప్రసన్న (8)లు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో, నిర్మల్ హైస్కూల్లో బి శ్రీ నిధి (8), డి నేహ (8), యం సాయి శృతి, డి కీర్తి ప్రియలు ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలతో పాటు గౌతం మోడల్ స్కూల్ విద్యార్థులు పి సాయి హనుసుజా (8), వై భవ్యశ్రీ (8), పి ఉషారాణి (8) తదితరులు విజేతలుగా ఎంపికయ్యారని, వారికి ఫిబ్రవరి 21న యన్‌టిఆర్ కళాక్షేత్రం నందు జరిగే సభలో అతిథులు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేస్తామని తెలియజేశారు. అదే రోజు జరిగే వేషధారణ పోటీల విజేతలకు కూడా బహుమతి ప్రదానం ఉంటుందని తెలిపారు.

# తడి, పొడి చెత్త నిర్వహణపై అవగాహన





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

కలర్ కోడెడ్‌లో పేర్కొన్న వ్యర్థాల సేకరణ క్రమ పద్దతిలో చేయడం వల్ల, వ్యర్థాల నిర్వహణ సామర్థ్యాన్ని పెంచుకోవచ్చని జిజిహెచ్‌లో నిరంతరం వ్యర్థాల నిర్వహణ జరుగుతుందని, దీని కారణంగా పర్యావరణానికి మేలు జరుగుతుందని, అడ్మినిస్ట్రేటర్ కె అద్దయ్య , డిప్యూటీ సూపరెంటెండెంట్ డాక్టర్ నామినేని కిరణ్ కుమార్ తెలిపారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర భాగంగా ఈ మాసం థీమ్ జిజిహెచ్ లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలర్ కోడెడ్ వ్యర్థాల విభజన, తడి, పొడి చెత్తల నిర్వహణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నర్సింగ్ విద్యార్థులు చక్కటి స్కిట్‌ను ప్రదర్శించారు. ఇంటిలో, బయట వ్యర్థాల నిర్వహణ సరిగా లేకపోవడం కారణంగా వచ్చే నష్టాలను వివరిస్తూ స్కిట్ ప్రదర్శించారు. అనంతరం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేపట్టారు. విద్యర్థులు, శానిటేషన్ సిబ్బంది, జిజిహెచ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్‌ఆర్‌ఎంవో డాక్టర్ మాధవీలత, డిప్యూటీ సీఎస్‌ఆర్‌ఎంవో డాక్టర్ చెంచయ్య, సైకియాట్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాగర్, రిసోర్స్ పర్సన్స్, సౌజన్య, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయ సేవలు వినియోగించుకుందాం

## మండల ఆరోగ్య అధికారి ప్రసాద్



(షణ్ముఖ వెలుగు, సంతనూతలపాడు, ఫిబ్రవరి 15)

ప్రకాశం జిల్లా ప్రధాన న్యాయపూర్తి ఏ.భారతి, స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న ప్రత్యేక న్యాయ సేవా కార్యక్రమాలను వినియోగించుకుందామని సంతనూతలపాడు మండల ఆరోగ్య అధికారి ప్రసాద్ పేర్కొన్నారు. సంతనూతలపాడు మండలంలో 15 రోజులు పాటు దివ్యాంగుల సంక్షేమానికి అవగాహన సదస్సుల నిర్వహణలో భాగంగా శనివారం మైనంపాడు గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దివ్యాంగులు, వారి తల్లిదండ్రులు, ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. జిల్లా లోక్ అదాలత్ స్టాండింగ్ కౌన్సిల్ అడ్వకేట్ డాక్టర్ నూకతోటి రవికుమార్ నేతృత్వంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆరోగ్య అధికారి ప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా స్టాండింగ్ కౌన్సిల్ న్యాయవాది రవికుమార్ మాట్లాడుతూ దివ్యాంగుల కోసం ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలను వినియోగించుకుని వారిని చక్కదిద్దాలని కోరారు. అదేవిధంగా పరిసరాల శుభ్రతని పాటించాలని బాల్య వివాహాల వచ్చే అనర్థాల గురించి తల్లిదండ్రులకు తెలియజేయాలని కోరారు వివరించారు. కార్యక్రమంలో న్యాయసేవాధికారాసంస్థ పారలీగల్ వాలంటీర్ పాటిబండ్ల సతీష్ , ఏఎన్‌ఎం కె నాగలక్ష్మి అంగన్వాడి టీచర్లు, సౌజన్య, అనురాధ, ఆశా వర్కర్లు పి సుబ్బమ్మ ఆర్ సెల్ఫీ మేరీ పి మేరికుమారి, ఆర్ ఈశ్వరమ్మ, తల్లులు టి.నాగమణి, టి.కళ్యాణి, జి.నర్సయ్య, పి.సింగయ్య, ఆర్. సింగయ్య ,పి. పేరమ్మ, ఈ సింగమ్మ, ఏ నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

# 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర" మహోన్నత కార్యక్రమం

## రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి

(షణ్ముఖ వెలుగు, కొండపి, ఫిబ్రవరి 15)

'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర ' మహోన్నత కార్యక్రమమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖమాత్యులు డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. శనివారం మండలంలోని జార్లపాలెం గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియాతో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా స్థానికులు, విద్యార్థులతో కలిసి నిర్వహించిన అవగాహన ర్యాలీలో వారు పాల్గొన్నారు. అనంతరం ఇంకుడు గుంతల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతకు కూడా ప్రజలందరూ ప్రాధాన్యం ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ దిశగా ప్రజల్లో అవగాహన పెంచడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టినట్లు చెప్పారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు ఇంకుడుగుంతల నిర్మాణానికి కూడా ప్రభుత్వం ఆర్థిక సహాయం చేస్తున్నట్లు తెలిపారు. ఇంట్లో వివిధ అవసరాలకు వినియోగించిన నీటిని డ్రైనేజీలలోకి, రోడ్లపైకి వదలకుండా ఇంకుడు గుంతలు తవ్వుకొని వాటిలోకి మళ్ళిస్తే భూగర్భ నీటిమట్టం పెరుగుతుందని మంత్రి చెప్పారు. తద్వారా పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతోపాటు రోగాలను నివారించవచ్చని అన్నారు. అందుకే రాష్ట్రవ్యాప్తంగా శనివారం ఇంకుడు గుంతలను నిర్మించే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ క్రమంలో మన జిల్లాలో కూడా సుమారు15 వేల ఇంకుడు గుంతలను నిర్మించాలని లక్ష్యంగా నిర్దేశించినట్లు తెలిపారు. జార్లపాలెం గ్రామంలో 150 ఇంకుడు గుంతలను నిర్మిస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం స్వచ్ఛంగా ఉండటం ద్వారా మొత్తం ప్రకాశం జిల్లా కూడా స్వచ్ఛంగా ఉంటుందన్నారు. ఈ దిశగా ప్రజలందరూ తమ వంతు బాధ్యతను నిర్వహించాలని మంత్రి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర కార్యక్రమలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామాన్ని స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతీనెలలో మూడో శనివారం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ నెలలో ఇంకుడు గుంటలు త్రవ్వే కార్యక్రామాన్ని చేపట్టినట్లు మంత్రి తెలిపారు. అలాగే అర్బన్ ప్రాంతాలలో కూడా చెత్తను సేకరించి చెత్తనుండి సంపద సృష్టించడం, చెత్త నుంచి విద్యుత్ తయారు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. ఇందుకు అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఇంకుడుగుంతల ఆవశ్యకతపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పిలుపునిచ్చారు. వీటి నిర్మాణం ద్వారా జార్లపాలెం గ్రామం జిల్లాకే స్ఫూర్తిగా నిలవాలని ఆమె అభిలాషించారు. తడి చెత్తను, పొడి చెత్తను ఇంటి వద్ద ప్రజలు వేరు చేసేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రత ద్వారానే ఆరోగ్యకర సమాజము ఆవిష్కృతమవుతుందన్నారు. పిల్లలు ఆరోగ్యముగా ఎదిగే అవకాశం కల్పించాలని, వారికి బాల్యవివాహాలు చేయకుండా కనీసం ప్రతి ఆడబిడ్డ డిగ్రీ చదివేలా చూడాలని ప్రజలకు ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. పరిసరాల పరిశుభ్రత పనుల్లో పారిశుద్ధ్య కార్మికులతో కలిసి మంత్రి, కలెక్టర్ స్వయంగా పాల్గొని స్థానికుల్లో స్ఫూర్తిని నింపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటి వనరులను పొదుపుగా వాడుకోవటం, భూగర్భ నీటిమట్టం పెరిగేందుకు తీసుకోవలసిన చర్యలు, ఇంకుడు గుంతల నిర్మాణ ఆవశ్యకతను తెలియజేసేలా ఈ కార్యక్రమంలో నిర్వహించిన నాటక ప్రదర్శన స్థానికులను ఆకట్టుకుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో తమ వంతు బాధ్యత నిర్వహిస్తామని స్థానికులతో ఈ సందర్భంగా మంత్రి, కలెక్టర్ ప్రతిజ్ఞ చేయించారు. రెండు డ్వాక్రా సంఘాలకు మూడు లక్షల రూపాయల చొప్పున మంజూరైన రుణాలను ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంత్రి , కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ కె.లక్ష్మీ ప్రసన్న, డి.పి.ఓ. జి.వెంకట నాయుడు, డ్వామా పీ.డీ. జోసఫ్ కుమార్, జడ్పీ సి.ఈ.ఓ. బి.చిరంజీవి, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, ఆర్డబ్ల్యుఎస్ ఎస్.ఈ. బాల శంకర్ రావు, డివిజనల్ పంచాయతీ అధికారి పద్మ, స్థానిక మండల అభివృద్ధి అధికారి రామాంజనేయులు, తహసీల్దార్ మురళి, ఇతర అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.











# రోడ్లపై చెత్తను శుభ్రపరిచిన ఎరిక్షన్ బాబు

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, ఫిబ్రవరి 15)

యర్రగొండపాలెం పట్టణంలోని పలు వీధులలో నిర్వహించిన స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీధులలో ఉన్న చెత్తను ఆయన స్వయంగా ఊడ్చి ఎత్తారు. ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నినాదంతో యర్రగొండపాలెం నియోజకవర్గ ప్రజలు తమ వీధులను ప్రరిశుభ్రంగా ఉంచుకునే బాధ్యత అందరిదీ అన్నారు. పంచాయతీ కార్మికులతో పాటు తాము కూడా తన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకువాలని పిలుపునిచ్చారు. అనంతరం పంచాయతీ కార్యాలయ పారిశుధ్య కార్మికులకు ఎరిక్షన్ బాబు శాలువాలు పూల దండలతో సన్మానం చేసి వారి సేవలను కొనియాడారు అనంతరం పట్టణంలో స్వచ్ఛత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ శ్రీనివాసులు పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి , టీడీపీ నాయకులు వేగినాటి శీను తోట మహేష్ నాయుడు పట్టణ అధ్యక్షుడు షేక్ మస్తాన్ వలి ముండ్ల సురేష్ మంద భాస్కర్, పంచాయతీ పారిశుధ్య కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.







# బాల్య క్యాన్సర్‌పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 15)

బంగారు బాల్యం కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ బాల్య క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం వైద్య ఆరోగ్యశాఖ,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కనిగిరి పురపాలక శాఖ పరిధిలోని టకారి పాలెంలో బాల్య క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ మన దేశంలో పిల్లల్లో క్యాన్సర్స్ పెద్దవారితో పోలిస్తే ఐదు శాతం వరకూ ఉంటాయని ప్రతి సంవత్సరం దాదాపు 45 వేల మంది పిల్లలు క్యాన్సర్‌కు గురవుతున్నారని అన్నారు.ఆడుకునే పసిప్రాయం, అభం శుభం తెలియని అమాయకత్వం, క్యాన్సర్ అనే పదానికి అర్థమే తెలియని బాల్యం కానీ, ఇదేమీ క్యాన్సర్‌కు అడ్డుకాదని ముందుగా గుర్తించి చికిత్స చేయిస్తే క్యాన్సర్ బారి నుండి బాలలను కాపాడుకోవచ్చు అని అన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ ప్రియర్షా నందా మాట్లాడుతూ పెద్దవారిలో వచ్చే అన్ని క్యాన్సర్లు పిల్లల్లో వచ్చే ప్రమాదం ఉన్నా కొన్ని క్యాన్సర్స్ పిల్లల్లో ఎక్కువగా ఉంటాయని అవి రక్త సంబంధిత క్యాన్సర్ లుకేమియా, మెదడులో వచ్చే కణితులు బ్రెయిన్ ట్యూమర్, లింఫోమా, సాఫ్ట్ టిష్యూ సార్‌కోమా పిల్లల్లో క్యాన్సర్ ఎటువంటి లక్షణాలు కలిగించకుండానే సడన్‌గా జ్వరం వంటి లక్షణాలతో బయటపడవచ్చు. ఒకరిని లేదా ఇద్దరిని అపురూపంగా పెంచుకొనే తల్లిదండ్రులు పాపకో, బాబుకో క్యాన్సర్ అని తెలియగానే ఎంతో తల్లడిల్లి పోతారని తీవ్రమైన మానసిక కుంగుబాటుకు గురవుతారు కానీ, కొంత ఉపశమనం కలిగించే విషయం ఏమిటంటే పిల్లల్లో క్యాన్సర్లు చాలావరకూ పూర్తిగా నయం చేయదగినవే. మన ముందు కనిపించే చాలామంది సెలబ్రెటీలు, సినిమా తారలు చిన్నప్పుడు క్యాన్సర్‌కు గురయినా, ట్రీట్‌మెంట్ తీసుకొని అందరిలాగానే సాధారణ జీవితం గడుపుతూ వారు ఎంచుకున్న రంగంలో ముందుకు వెళ్తున్నారుని అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఎఎన్‌ఎం లక్ష్మి, పారా లీగల్ వాలంటీర్లు, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ మండ్రు రమేష్ బాబు, జి ఎస్ అండ్ జిడికె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, దాసరి మురళి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు,పట్టణ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనకు గురిచేసే క్లస్టర్ పాఠశాల సముదాయ సమావేశాల సమయాన్ని వ్యతిరేకిస్తున్నాం

## ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)



ఉపాధ్యాయులకు అసౌకర్యంగా వున్న ఆందోళనకు గురిచేసే క్లస్టర్ పాఠశాల సముదాయ సమావేశాల సమయాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) రాష్ట్ర సంఘటన కార్యదర్శి సిహెచ్ శ్రావణ కుమార్, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కే మల్లికార్జునరావు, టి దిలీప్ చక్రవర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం వరకు పాఠశాలలో హాజరై మధ్యాహ్న భోజనం తర్వాత సమావేశాలకు హాజరు కావడం ఉపాధ్యాయులకు ఇబ్బందిగా ఉన్నదని సమావేశాలు ఉదయం తొమ్మిది గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.క్లస్టర్ సమావేశాలు వలన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు ఉపయోగకరంగా ఉంటుంది కానీ క్లస్టర్ పరిధిలో ఇద్దరు ముగ్గురు మాత్రమే ఉండే ఉన్నత,ప్రాథమికోన్నత పాఠశాలల సబ్జెక్టు టీచర్లకు ఏవిధంగా ఉపయోగకరమో అధికారులు ఆలోచించాలన్నారు. మండలంలోని ప్రతి క్లస్టర్ కు ఒక సబ్జెక్టు కేటాయించి మండలంలోని సబ్జెక్టు టీచర్లు అందరూ హాజరై చర్చించుకుంటే ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మధ్యాహ్నం 1.30 తర్వాత ఫేసియల్ అటెండెన్స్ వేయకుండా లాక్ చేయడం సాయంత్రం 5 గంటలకు సమావేశం అయిపోతే 5.30 తర్వాతే ఫేషియల్ అటెండెన్స్ వేయాలనడం 5.30 తర్వాత కూడా అటెండెన్స్ వేసేకి సర్వర్ పనిచేయకపోవడం ఉపాధ్యాయులను ఆందోళనకు గురి చేసిందని ఇలాంటి చర్యలను వ్యతిరేకిస్తున్నామని వచ్చే సమావేశాలు ఉదయం 9 నుండి సాయంత్రం నాలుగు వరకు నిర్వహించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# ఘనంగా శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 12వ వార్షికోత్సవ వేడుకలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)**



ఒంగోలులోని ప్రముఖ శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యొక్క 12వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చాపల వంశీకృష్ణ మాట్లాడుతూ 2013వ సంవత్సరంలో ఒక చిన్న క్లినిక్ గా మొదలు అయిన శ్రీరామ్ హాస్పిటల్ ప్రస్థానం 12 రకాల మల్టీస్పెషాలిటి వైద్య సేవలు అందించే స్థాయికి హాస్పిటల్ ఎదిగి దిగ్విజయంగా పుష్కరకాలం పూర్తి చేసుకుని 13వ సంవత్సరంలోకి అడుగు పెట్టింది అని , ఈ సందర్భంగా తమ హాస్పిటల్ అభివృద్ధిలో భాగమైన ప్రకాశం జిల్లా ప్రజలకు ,డాక్టర్లకు శ్రేయోభిలాషులకు ,స్నేహితులకు మరియు కుటుంబ సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఇప్పటివరకు ఈ 12 సంవత్సరాల కాలంలో కొన్ని వేల మంది పేషెంట్లు వైద్య సేవలు పొందారని ,గత 12 సంవత్సరాల క్రితం ఒక పాత్రికేయ మిత్రుని సూచన మేరకు ప్రతి నెల మొదటి గురువారం పేద ప్రజలకు ఉచితంగా మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభించామని, దీనిలో భాగంగా ఉచిత ఓపి , బీపీ ,షుగర్, ఈసీజీ ,థైరాయిడ్ ,గర్భిణీ స్త్రీలకు స్కానింగ్, ఎముకల పట్టుత్వ సాంద్రత పరీక్షలు లాంటి 11 రకాల విలువైన వివిధ పరీక్షలు ఉచితంగా చేస్తున్నామని ఈ వైద్య సదుపాయాలను కొన్ని వేల మంది పేద ప్రజలు ఇప్పటివరకు వినియోగించుకున్నారని, మునుముందు ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ మాట్లాడుతూ పేదల డాక్టర్ చాపల వంశీకృష్ణ గారు ఎదిగిన విధానం ఎంతోమందికి ఆదర్శంగా నిలుస్తుందని, సముద్ర తీర ప్రాంతమైన కొత్తపట్నం- పల్లెపాలెం గ్రామం నుండి ఈరోజు అంతర్జాతీయ స్థాయికి ఎదిగిన విధానం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం అని తెలిపారు. అలాగే ఒంగోలులో అత్యంత క్లిష్టమైన కీళ్ల మార్పిడి ఆపరేషన్లు ఎన్నో డాక్టర్ చాపల వంశీకృష్ణ గారు నిర్వహించారు అని తెలియ చేశారు. వైద్యం -విద్య పరంగా ఆయన చేస్తున్న సేవలు, పేద ప్రజలకు ఉచితంగా అందిస్తున్న వైద్య సేవలు మరియు గ్రామాలు దత్తత తీసుకోవడం,విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ , బాలికలకు ఉచిత బస్సు పాసులు, నగదు బహుమతులు, ప్రోత్సాహకాలు , చదువు చెప్పిన గురువులను గౌరవించి వారిని సన్మానించడం, ఆర్టీసీ బస్సు షెల్టర్లలో ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బెంచిలు బహుకరించడం, రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం ఇలా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్న శ్రీరామ్ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ చాపల వంశీకృష్ణ, చాపల శాంత కుమారి దంపతులను అభినందించారు. సీనియర్ నాయకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ చిన్నప్పటినుండి ఎన్నో కష్టాలు అనుభవించి, ఎంతో కష్టపడి చదివి ఇప్పుడు ఈ స్థాయికి ఎదిగి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని వందల మందికి ఉపాధి కల్పిస్తూ ఎంతో మంది విద్యార్థులను చదివిస్తూ, పేద ప్రజల, మన అందరి అభిమాన డాక్టర్ అయిన చాపల వంశీకృష్ణ, చాపల శాంతకుమారి లను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా 12వ వార్షికోత్సవం కేకుని కట్ చేసి అందరికీ అభినందనలు తెలిపారు. శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ 12వ వార్షికోత్సవ సందర్భంగా ఒంగోలులోని పాఠశాలలకు వైద్యరంగం మీద నిర్వహించిన క్విజ్ పోటీలలో పాల్గొని విజేతలు అయిన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. హాస్పిటల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగస్తులకు అవార్డులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మండవ మురళీకృష్ణ, తేళ్ల అరుణ, కార్పొరేటర్లు గురవయ్య, మల్యాద్రి, సరస్వతి విద్యాసంస్థల చైర్మన్ రమణారెడ్డి, సామాజిక కవి పిన్ని వెంకటేశ్వర్లు, హైకోర్టు లాయర్ ఇస్మాయిల్, ముస్లిం హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఇస్మాయిల్, ఆంధ్ర ప్రదేశ్ బిసి ఉద్యోగస్తుల అసోసియేషన్ స్టేట్ ప్రెసిడెంట్ డాక్టర్ బక్కమంతుల వినయ్, హస్పిటల్ వైద్యులు డాక్టర్ సానల ధీరజ్ బాబు, డాక్టర్ కుమార్ వర్మ, డాక్టర్ జెరుషా జాస్మిన్, డాక్టర్ సుధీర్, డాక్టర్ సరయు, డాక్టర్ పల్లవ్, డాక్టర్ ఏడుకొండలు, జనరల్ మేనేజర్ బైరెడ్డి ప్రవీణ్ కుమార్, మార్కెటింగ్ మేనేజర్ ఖాసిం సైదా, ఒంగోలులోని ప్రముఖులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.





# గ్రామ అభివృద్ధికి సహకరించాలి



**(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 15)**

ఇటీవల ఎన్నికల ప్రచారంలో భాగంగా ముండ్లమూరి వారి పాలెం గ్రామానికి పలు అభివృద్ధి పనులకు కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, ఆ మేరకు గ్రామంలో పనులు వేగవంతం చేయాలని ముండ్లమూరి వారి పాలెం గ్రామస్తులు నేడు హైదరాబాద్ లోని ఏపీ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్యను కలసి విన్నవించారు. గ్రామానికి చెందిన యువ నాయకులు నల్లూరి మాధవ ఆధ్వర్యంలో యువకులు శనివారం దామచర్ల సత్యను మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనులపై విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి దామచర్ల కుటుంబం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని సత్య తెలిపినట్లు అన్నారు. మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి నియోజకవర్గ అభివృద్ధి పై దృష్టి పెట్టి ఒక ప్రణాళిక ప్రకారం అభివృద్ధికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణం, వ్యవసాయ సంబంధిత రోడ్లు త్వరతగతిన పూర్తి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ మేరకు గ్రామస్తులు దామచర్ల సత్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు కూడా సబ్సిడీ రుణాలు విడుదల చేయాలి

## దళిత నేత నీలం డిమాండ్



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)**

అగ్రకులాలకు, బీసీలకు కేటాయించినట్లే ఎస్సీ,ఎస్టీ, బీసీ మైనార్టీలకు నిధులు విడుదల చేయాలని శనివారం మేదరమెట్లలో శనివారం విలేకరుల సమావేశంలో దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు నీలం నాగేంద్రం డిమాండ్ చేశారు. శనివారం బాపట్ల జిల్లా మేదరమెట్లలో జరిగిన విలేకరుల సమావేశంలో నేరం నాగేంద్రం మాట్లాడారు. ఎకనామికల్లి వేకర్ సెక్షన్ పేరిట కమ్మ రెడ్డి కాపు క్షత్రియ బ్రాహ్మణ వైశ్య కులాలకు సబ్సిడీ రుణాలు మంజూరు చేసిన కూటమి చంద్రబాబు ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ మైనారిటీలకు సబ్సిడీ రుణాలు ప్రకటించి కూడా ఆన్లైన్ ఆపివేయటం ఆశ్చర్యంగా ఉందన్నారు. ఎస్సీ ,ఎస్టీ మైనార్టీలకు ఆయా కార్పొరేషన్ల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా యాక్షన్ ప్లాన్ ప్రకటించి బడ్జెట్ లోటు పేరుతో ఆన్లైన్ ఆన్లైన్ ఆవివేయడం చంద్రబాబు ప్రభుత్వ అసమర్థతను, దివాలాకుతనాన్ని తెలియజేస్తుందన్నారు. అమరావతి అభివృద్ధి పేరుతో లక్షల కోట్లు రుణాలు తెచ్చిన చంద్రబాబు ప్రభుత్వం ఎస్ సి ,ఎస్ టి మైనార్టీల రాజ్యాంగ సబ్సిడీ రుణాలని తేలేకపోవటం ఎస్సీ ,ఎస్టీ మైనార్టీల అభివృద్ధి పట్ల చంద్రబాబు వివాక్షకు నిదర్శనం అన్నారు. గత ఐదేళ్లగా జగన్ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ రిలీఫ్ ఫండ్స్ కూడా రాష్ట్రంలో విడుదల చేయలేదన్నారు. అలాగే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను కూడా జగన్ ప్రభుత్వంలో రూపాయి కూడా విడుదల చేయలేదన్నారు. జగన్ ఐదేళ్ల పాలనలో బ్యాంకులతో సంబంధం లేకుండా ఎస్సీ ఎస్టీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించి ఎన్ఎస్ఎఫ్, ఎన్ ఎస్ కె ఎఫ్ డి సి, ఎన్ ఎస్ ఎఫ్ డి సి, అలాంటి పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున హామీ ఉన్నందున రూపాయి కూడా కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి విడుదల కాలేదు అన్నారు అలాగే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు 2019 నుండి 2024 వరకు కాకి లెక్కల తోనే కారం గడిపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కమిషన్లు వచ్చి పోలవరం, అమరావతి ప్రాజెక్టుల పై ఉన్న అభిమానం దళితుల రాజ్యాంగ ఎస్సీ ,ఎస్టీ సబ్ ప్లాన్ , ఎస్సీ, ఎస్టీ రిలీఫ్ సంక్షేమ బడ్జెట్లపై చంద్రబాబు ప్రభుత్వం వివక్ష అన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య, కాకుమాను రవి, ఎర్రమల శ్రీను, అంబేద్కర్ ఆశయ సమాజ్ యువ నాయకులు కొయ్యల తిరుపతి స్వామి, తదితరులు ఉన్నారు.

# స్వచ్ఛత మన ఆరోగ్యానికి భద్రత

## ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి





**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఫిబ్రవరి 15)**

స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కనిగిరి పట్టణంలో సోర్స్ రిసోర్స్ అనే థీమ్ పై స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి,మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ పాల్గొన్నారు. తొలుత జూనియర్ కళాశాల ఆవరణంలో శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. దేశంలోనే అత్యంత పరిశుభ్ర రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాలనే లక్ష్యంతో ఎన్ డిఏ ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛదివస్ కార్యక్రమాన్ని నిర్వహించనునట్లు కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి తెలిపారు.స్వచ్ఛత మన ఆరోగ్యానికి భద్రతని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో ప్రజల భాగ్యస్వామ్యంతో విజయవతంగా నిర్వహించేందుకు అధికారులు తగిన శ్రద్ధ చూపాలన్నారు.ఈ సందర్బంగా చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల విద్యార్థులకు తడి చెత్తకు గ్రీన్ డస్ట్ బిన్, పొడి చెత్తకు బ్లు డస్ట్ బిన్, హానికరమైన చెత్త కు రెడ్ డస్ట్ బిన్ వినియోగించుకోవాలని అవగాహన కలిగించారు. స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమం పై గుడ్ హెల్ప్ ఫౌండేషన్ డైరెక్టర్ రమేష్ బాబు అవగాహన కలిగించారు.అనంతరం విద్యార్థులతో కలసి స్వచ్ఛ్ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.వార్డులలో శానిటరీ ఇన్స్పెక్టర్, కార్యదర్శులు గృహంలో,పాఠశాలలో దుకాణాలలో, కార్యాలయాలలో ఏర్పడే చెత్తను మూడు రకాలుగా వేరు చేసేలా అవగాహన కల్పించారు.కార్యక్రమం లో ఎం పి పి దంతులూరి ప్రకాశం,ఇంచార్జి కమిషనర్ ఎ ఈ కోటేశ్వరరావు,శానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్, జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రమణా రెడ్డి,పి సి పల్లి ఎం ఈ ఓ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంజీవ్,మున్సిపాలిటీ అధికారులు,మెప్మా అధికారి రఘు, సిబ్బంది,మాజీ ఎం పి పి ఎన్.వెంకటేశ్వర్లు, టి డి పి కనిగిరి పట్టణ అధ్యక్షులు తమ్మినేని శ్రీనివాసలరెడ్డి,హెచ్ ఎం పాడు టి డి పి అధ్యక్షులు తిరుపతరెడ్డి,టి డి పి నాయకులు ఫిరోజ్, ఫయాజ్, వెంకటేశ్వర్లు, శేషయ్య,ఐ వి నారాయణ, జి ఎస్ అండ్ జి డి కె ఫౌండేషన్ కోఆర్డినేటర్ నవ కుమార్, టి డి పి మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.






# సెయింట్ జోసఫ్ హై స్కూల్ కరస్పాండెంట్ కె వి వర్గీస్‌ను సన్మానించిన సీఎం చంద్రబాబు





**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 15)**

మండల కేంద్రమైన ఉలవపాడు సెయింట్ జోసఫ్ హై స్కూల్ కస్పాండెంట్ కె వి వర్గీస్ స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం కందుకూరుకు వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు స్వయంగా వర్గీస్‌ను శాలువాతో సత్కరించి అవార్డును బహుకరించారు.

# అంగరంగ వైభవంగా శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు

## ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన శ్రావణి దంపతులు

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)**





పొదిలి పట్టణంలోని ఓబులశెట్టి వారి వీధిలో వేంచేసియున్న కోదండ రామస్వామి 25వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శనివారం వైభవోపేతంగా ముగిశాయి. శనివారం చివరి రోజు కావడంతో దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి జనసేన నాయకులు శ్రావణి వెంకటేశ్వర్లు సతీమణి విజయ గౌరి (మాజీ ఎంపిపి)లను దేవస్థానం కమిటీ సభ్యులు శనగపల్లి నాగేశ్వరరావు సతీమణి మల్లీశ్వరి ల చేతుల మీదుగా పట్టు వస్త్రాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం స్వామి వార్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తదుపరి భక్తులకు అన్నదానం చేశారు.

# దివ్యాంగుల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదు

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)**

దివ్యాంగుల సమస్యలను పరిష్కరించడంలో ఎలాంటి నిర్లక్ష్యము, తాత్సారము ఉండరాదని జిల్లా కలెక్టర్ శ్రీమతి ఏ.తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం శనివారం ప్రకాశం భవనములో ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ శ్రీ.ఆర్. గోపాలకృష్ణ పాల్గొని దివ్యాంగుల నుంచి అర్జీలను స్వీకరించారు. వివిధ శాఖల ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 60 మంది దివ్యాంగులు వారి సమస్యలపై అర్జీలను సమర్పించినట్లు చెప్పారు. సత్వరమే ఈ అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆమె ఆదేశించారు. దివ్యాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు శ్రీమతి జి.అర్చన ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆర్ఎంపి వైద్యులు యర్రం వెంకటరెడ్డి

**(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)**



పొదిలి పట్టణంలోని ఓబులశెట్టి వారి వీధిలో వేంచేసి యున్న కోదండ రామస్వామి 25వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభమైన బ్రహ్మోత్సవ వేడుకలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెడ్డి జేఏసి డాక్టర్ విభాగం రాష్ట్ర సహాయ కార్యదర్శి యర్రం వెంకటరెడ్డి హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ప్రత్యేక పూజల అనంతరం శాలువా, పూలమాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శనగపల్లి నాగేశ్వరావు, ఆలయ పూజారి మురళి, తదితరులు పాల్గొన్నారు.

# వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2,000 కోట్లు కేటాయించాలి

## ఈ నెల 17వ తేదీ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ పిలుపు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 15)

నిరంతరం కరువు కాటకాలతో సతమతమవుతున్న పశ్చిమ ప్రకాశానికి వరప్రసాదమైన పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులకు వచ్చే బడ్జెట్లో రెండువేల కోట్లను కేటాయించాలని, అలాగే ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ మంజూరు చేయాలని కోరుతూ ఈ నెల 17వ తేదీ మార్కాపురం సబ్ కలెక్టర్ కార్యాలయం, కనిగిరి ఆర్డిఓ కార్యాలయాల వద్ద సిపిఐ ఆధ్వర్యంలో జరుగు ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం ఉదయం స్థానిక పూల సుబ్బయ్య శాంతిభవన్లో పార్టీ పట్టణ కార్యదర్శి చిత్తారి పెద్దన్న అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ మాట్లాడుతూ గత ఏడు దశాబ్దాలుగా పశ్చిమ ప్రకాశం పాలకుల నిర్లక్ష్యానికి గురవుతూనే ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. రాజకీయ పార్టీలు వెలిగొండ ప్రాజెక్టును రాజకీయంగా వినియోగించుకుని ఓట్లు లబ్ధి పొందుతున్నారే తప్ప ఆచరణలో నిర్మాణ పనులు పూర్తి చేయడం లేదని విమర్శించారు. మూడు దశాబ్దాల క్రితం శంకుస్థాపన చేసినప్పటికీ ఈ ప్రాజెక్టు నేటికీ పూర్తి కాలేదంటే ఇటు టిడిపి అటు వైసిపి, కాంగ్రెస్ పార్టీలు నైతిక బాధ్యత వహించాలని ఆయన అన్నారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రకాశానికి కృష్ణా జలాలే శరణ్యమని సిపిఐ ఆధ్వర్యంలో స్వర్గీయ పూల సుబ్బయ్య, గుజ్జుల యలమందరెడ్డి ,స్థానికొమ్ము కాశిరెడ్డి ,రావులపల్లి చెంచయ్య ల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరిగిన పోరాటాల ఫలితంగానే ఈ ప్రాజెక్టుకు 1996లో నాటి, నేటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన ముంపు గ్రామాల ప్రజలకు నేటికీ ఆర్ ఆర్ ప్యాకేజీ మంజూరు చేయకపోవడం దుర్మార్గమైన చర్యని ఆయన అన్నారు. ఇప్పటికైనా ముంపు గ్రామాల బాధితులను దృష్టిలో ఉంచుకొని వెంటనే పునరావాస చర్యలు చేపట్టాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వర్షాభావ పరిస్థితుల కారణంగా వేసిన పంటలు పండక పంట కోసం తెచ్చిన అప్పులు తీర్చలేక రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ.. మరోవైపు గత్యంతరం లేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. పశ్చిమ ప్రకాశంలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో వ్యవసాయ కూలీలు ఇతర జిల్లాలకు పెద్ద ఎత్తున తరలి వెళ్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేంతవరకు సిపిఐ పెద్ద ఎత్తున ఉద్యమాలు కొనసాగిస్తుందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ అన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి హనుమారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే దుర్భిక్ష పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రాంతం ఏదైనా ఉందంటే అది ఒక్క పశ్చిమ ప్రకాశం మాత్రమేనని అన్నారు. ఈ విషయాన్ని మేము తేలిగ్గా చెప్పడం లేదని, శాటిలైట్ ద్వారా ఈ వాస్తవాలు వెలుగులోకి వచ్చాయని ఆయన అన్నారు. పాలకులు తిరోగమన విధానాల నేపథ్యంలో వ్యవసాయ రంగం కూడా నేడు తీవ్ర సంక్షోభంలోకి కురకపోయిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నెల 17 న వెలిగొండ ప్రాజెక్టు కోసం జరిగే ఉద్యమంలో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి హనుమారెడ్డి రైతు లోకానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్కే కాసిం నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు కొండయ్య పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఉప సర్పంచ్ యాదాల







(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 15)

పామూరు పట్టణం నందు కందుకూర్ రోడ్ లో ప్రతి మూడవ శనివారం నిర్వహించే స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పామూరు గ్రామపంచాయతీ చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద ఉప సర్పంచ్ యాదాల సాయికిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి డివిజన్ డిఎల్డిఓ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయితీ ఈవో అరవింద్‌రెడ్డి, పంచాయతీ సిబ్బంది, స్వచ్ఛంద ప్రతిజ్ఞ, ప్రమాణాలు చేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సిబ్బంది టిడిపి, జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, ఫిబ్రవరి 15)

పరిసరాలు పరిశుభ్రతే లక్ష్యంగా – నీటి సంరక్షణే ధ్యేయంగా పెద్దా రవీడు మండలం బద్వీడు చెర్లోపల్లి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఇంకుడు గుంతలపై ప్రజలకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అధికారి టి ఎ రాణి శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో స్థానికులతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. వర్షపు నీటిని భూగర్భ జలా లుగా మార్చుకునేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయో గపడతాయని అన్నారు. ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన వరికుంట్ల అనిల్, సురేఖ దంపతులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

పొదిలి పట్టణంలోని ఓబులశెట్టి వారి వీధిలో వేంచేసి యున్న కోదండ రామస్వామి 25వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు శనివారం వైభవోపేతంగా నిర్వహించారు. ఈ నెల 10వ తేదీ నుంచి ప్రారంభమైన బ్రహ్మోత్సవ వేడుకలు శనివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ సతీమణి సురేఖలు హాజరై స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి అనిల్ దంపతులను ఘనంగా స్వాగతం పలికారు. ప్రత్యేక పూజల అనంతరం శాలువా, పూలమాలలతో ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం పట్టు వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శనగపల్లి నాగేశ్వరావు, ఆలయ పూజారి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి డిగ్రీ మూల్యాంకనం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

ఆంధ్రకేసరి విశ్వవిద్యాలయం సంబంధించిన మొదటి సంవత్సరం మొదటి సెమిస్టర్ సంబంధించిన మూల్యాంకనం స్థానిక డిఎస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఒంగోలు యందు నేడు (16.02.2025) ఉదయం 10 గంటల నుండి ప్రారంభం అవుతాయని క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ డి కళ్యాణి ఒక్క ప్రకటనలో తెలియజేశారు. మొదటి సెమిస్టర్ సంబంధించిన అన్ని సబ్జెక్టులు పేపర్లు వచ్చినాయి అని క్యాంప్ ఆఫీసర్ పేర్కొన్నారు. అయితే ఉమ్మడి ప్రకాశం జిల్లా యందు ఉన్న ఒంగోలు మండలం ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కళాశాల అధ్యాపకులు అందరూ తమ యూనివర్సిటీ అపాయింట్మెంట్ ఐడి కార్డు, పర్సనల్ ప్రొఫైల్ , కళాశాల రిలీవింగ్ తీసుకొని రావాలని, అందరూ హాజరు కావలసిందిగా క్యాంప్ ఆఫీసర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. యూనివర్సిటీకి సంబంధించిన అపాయింట్మెంట్ ఐడి కార్డులు తమ కళాశాలలో ఉన్నాయని తెలియజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ లెటర్ ద్వారా నుండి ఐడి కార్డులు పొందాలని క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ డి కళ్యాణి ఒక ప్రకటనలో తెలిపారు.

## పెద్ద వెంకన్నపాలెంను సందర్శించిన ఎంపీడీవో డాక్టర్ సుజాత

(షణ్ముఖ వెలుగు, పొన్నలూరు, ఫిబ్రవరి 15)

మండలంలోని పెద్ద వెంకన్నపాలెంను శనివారం ఎంపీడీవో డాక్టర్ సుజాత సందర్శించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుజాత మాట్లాడుతూ మండలంలోని పెద్ద వెంకన్నపాలెం గ్రామపంచాయతీ కింద పీఎంఏజీవై ఎంపిక కాబడింది. కేవలం ఎస్సీ సామాజిక వర్గానికి సంబంధించిన ఈ పథకం సామాజికంగా ఆర్థికంగా మంచి జీవన ప్రమాణాలతో ఎస్సీ కాలనీల ప్రజలు ఉండాలని పెట్టారు. డొమైన్స్‌లో పొందుపరిచిన 50 ఇండికేటర్లు, 10 డొమైన్స్‌కి సంబంధించిన కాంపొండెంట్స్, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, ఆరోగ్యం , సంపూర్ణ పోషణ, హౌసింగ్, ఎలక్ట్రిసిటీ, అంతర్గత రోడ్లు, సోషల్ సెక్యూరిటీ సంబంధించిన వివరించి ప్రస్తుతం మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంలో అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను సమన్వయం చేసుకుంటూ సర్వే కన్వర్జేషన్ పనులు గురించి తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా పెద వెంకన్నపాలెం గ్రామంలో ప్రతి ఇంటికి ఇంకుడు గుంత నిర్మించాలని ప్రతి కాలనీ కూడా పచ్చదనం పరిశుభ్రతతో ఉండాలని ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్డి నాగేశ్వరరావు, ఏపీవో మాచర్ల, ఏపిఎం శ్రీనివాసులు, తుమాటి చిన్నప నాయుడు, చల్లా శ్రీనివాసులు, కోయా రాంబాబు, ఫీల్డ్ అసిస్టెంట్ చల్లా సురేష్, పంచాయతీ కార్యదర్శి రవి, అంగన్‌వాడీ కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.





## చెత్త నుంచి సంపద తయారీకి ప్రత్యేక కార్యక్రమం

### ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఒంగోలు నగరంలో చెత్త నుంచి సంపదను తయారు చేసేందుకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని తీసుకుంటున్నట్లు ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ప్రతి నెల మూడో శనివారం జరుగుతుందని. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఒంగోలు నగరపాలక సంస్థ కార్యాలయం నుండి కలెక్టరేట్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్ రావు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒంగోలు నగరంలో అన్ని విధులు కూడా స్వచ్ఛతనంగా ఉండేటట్లుగా ఒక ప్రణాళిక బద్ధంగా పనిచేయడం జరుగుతుందని గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఒంగోలు నగరాన్ని అభివృద్ధి చేశామని మరల పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్లాస్టిక్కు నిరోధించి కాటన్ వస్తువులపై దృష్టి సాధించాలని రోడ్లపై చెత్త వేయకుండా ఉంటే పర్యావరణాన్ని కాపాడుకోవచ్చని ఆయన తెలియజేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచన ప్రకారం భూగర్భ జలాలను పెంచాలని ఉద్దేశంతో ఇంకుడు గుంటల కార్యక్రమం ఒక యజ్ఞం లాగా చేపట్టబోతున్నామని వారు తెలిపారు. నగరపాల సంస్థ కమిషనర్ కోడూరు వెంకటేశ్వరరావు పరిసరాల పరిశుభ్రత కొరకు కొంత సమయం కేటాయిస్తూ నగరాన్ని సుందరంగా ఉంచేందుకు తమ కర్తవ్యం గా భావిస్తామని స్వర్ణాంధ్రప్రదేశ్ లక్ష్యంగా పనిచేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏపీ టూరిజం బోర్డ్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ ఇంజనీర్ చంద్రయ్య, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు పిచ్చియ్య, బాబ్జి, టిడిపి నాయకులు కొటారి నాగేశ్వరరావు, బండారు మదన్, గొల్లపూడి బాబురావు, పాలూరి వెంకటేశ్వర రెడ్డి, ము శ్రీనివాసరావు, వాసు, నగరపాలక అధికారులు, సిబ్బంది, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.









## పొదిలిలో విద్యుత్ శాఖ అధికారులు తనిఖీలు

### 27 కేసులు నమోదు

### రూ.2.80 లక్షల జరిమానా



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

పొదిలి పట్టణంలో శనివారం విద్యుత్ శాఖ అధికారులు తనిఖీలు చేపట్టారు 35 బృందాలుగా విడిపోయి పట్నంలోని అన్ని వార్డుల్లో తనిఖీలు చేశారు ఈ తనిఖీల్లో 27 కేసులు నమోదు చేసి రెండు లక్షల 80 మూడు వేల నాలుగు వందల రూపాయలు జరిమానా విధించినట్లు దర్శి ఈఈ పి శ్రీనివాసరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఈఈ హైమావతి, పొదిలి ఏడి ఈ దొండ్లపాటి హరిబాబు, ఏఈలు మోహన్‌రెడ్డి, నాగూర్ షరీఫ్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## గోపాలపురం నూతన శివాలయానికి ముఖద్వారం ఇచ్చిన గాడి మాధవ దంపతులు



(షణ్ముఖ వెలుగు, పామూరు, ఫిబ్రవరి 15)

మండలంలోని గోపాలపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం దేవస్థానానికి గాడి మాధవ శివ పార్వతి దంపతులు ప్రధాన ద్వారం ప్రధానం చేశారు గోపాలపురం గ్రామంలో ఎటువంటి సహాయ సహర్దాలు కావాలన్నా మేము ముందు ఉంటామని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## ఇంకుడు గుంతల కార్యక్రమం నిర్వహించిన బూత్ ఇంచార్జిలు

(షణ్ముఖ వెలుగు, కంభం, ఫిబ్రవరి 15)

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కంభం పట్టణ అర్బన్ కాలనీలో ఇంకుడు గుంతలు కార్యక్రమంలో 60వ బూత్ ఇన్చార్జ్ గుర్రం వెంకటరాజు 61వ బూతు ఇంచార్జ్ జెడి బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బూత్ ఇంచార్జిలు మాట్లాడుతూ ఇంకుడు గుంతలు ఉండడం వలన నీటిని నిల్వ ఉంచుకోవచ్చని, ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంతలు చేసుకొని నీటి కొరతను కొంతమేరా తగ్గించుకోవచ్చని తెలిపారు.



# ప్రతి ఒక్కరు తమ వీధులను, తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలి



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, ఫిబ్రవరి 15)

మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలో 15వ వార్డులో " స్వర్ణాంధ్ర - స్వచ్ఛంధ్ర " కార్యక్రమంలో పాల్గొని వీధులను మున్సిపల్ సిబ్బందితో కలిసి శుభ్రపరిచారు. అనంతరం మహిళలకు డస్ట్ బిన్‌లను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ, స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమమునకు పిలుపునిచ్చారని అన్నారు. మార్కాపురం నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో ఉన్న వీధులను , తమ ఇంటిని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దీని ద్వారా నియోజకవర్గంలోని ప్రతి ఇంటిని శుభ్రంగా ఉంచుకోగలుగుతామని, ప్రతి నెల 3వ శనివారం ఈ కార్యక్రమాన్ని చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, తెలుగుదేశం నాయకులు ప్రజలు పాల్గొన్నారు.









# ఇంకుడు గుంతలపై అవగాహన కార్యక్రమం ఎంపీడీవో శ్రీనివాసరావు



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఫిబ్రవరి 15)

పరిసరాలు పరిశుభ్రతే లక్ష్యంగా - నీటి సంరక్షణే ధ్యేయంగా మార్కాపురం మండలం నాయుడుపల్లిలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఇంకుడు గుంతలపై ప్రజలకు మండల అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కాలనీలో స్థానికులతో కలిసి అవగాహన రాలీ నిర్వహించారు. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మార్చుకునేందుకు ఇంకుడు గుంతలు ఎంతగానో ఉపయోగపడతాయని ఏపీఓ జీవరత్నం తెలిపారు. కార్యక్రమంలో వెలుగు ఏపిఎం పిచ్చయ్య ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా జైలులో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్, ఆంధ్రప్రదేశ్ వారి ఆదేశాల మేరకు "స్వచ్ఛఆంధ్ర" కార్యక్రమాన్ని జిల్లా జైలు, ఒంగోలు జైలు ఆవరణలో శుభ్రం చేయటం, టాయిలెట్లను శుభ్రపరచడం, తడి, పొడి చెత్తలను వేరు చేయడానికి స్పష్టంగా గుర్తించబడిన డబ్బాలను ఏర్పాటు చేయటం, జైలు ఆవరణలో పచ్చదనాన్ని పెంపొందించటం, జైలులోని ఖైదీలకు, సందర్శకులకు స్వచ్ఛమైన తాగునీటిని అందించటం వంటి కార్యక్రమాలు చేయటం జరిగింది. అలాగే ప్రజలకు అవగాహన కల్పించేందుకు "స్వచ్ఛ ఆంధ్ర" ర్యాలీ నిర్వహించి విజయవంతంగా అమలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని జిల్లా కారాగారం, ఒంగోలు పర్యావేక్షణాధికారి వరుణారెడ్డి ఆధ్వర్యంలో నోడల్ అధికారిగా జిల్లా సబ్ జైళ్ల అధికారి, ఒంగోలు మహమ్మద్ ఇర్ఫాన్, వైద్యాధికారి బ్రహ్మ తేజ, జైలరు శ్రీనివాసరావు, జిల్లా జైలు సిబ్బంది పాల్గొన్నారు.







# వాసవి విద్యాతికేతన్‌లో సాంస్కృతిక కార్యక్రమాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

స్థానిక వాసవి విద్యాతికేతన్ నందు నర్సరి, ఎల్‌కేజీ, యుకేజీ విద్యార్థులు కలర్స్, వెజిటబుల్స్, ఫ్రూట్స్, ఫ్లవర్ డే' ను డైరెక్టర్ , ప్రిన్సిపల్ కె. రంగయ్య , ఏవో కె. రంజిత్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నపిల్లల ఉపాధ్యాయినులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రతి విద్యార్థి ఈ కార్యక్రమంలో పాల్గొని వాటి వివరణ ఇస్తూ చిన్నారుల ఆటపాటలతో బుడి బుడి అడుగులతో పలుకులతో విచ్చేసిన తల్లిదండ్రులను ముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా డాక్టర్ పద్మావతి, డాక్టర్ వహీదా, డాక్టర్ దస్తగిరి విచ్చేశారు. చిన్న పిల్లలు ఎంతో ఆసక్తిగా ప్రతి విషయాన్ని నేర్చుకుని అవగాహన చేసుకుని ప్రదర్శించడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. విచ్చేసిన తల్లిదండ్రులకు పండు తాంబూలం ఇచ్చి సాగనంపారు. అతిథులను దుశ్శాలువాలతో సత్కరించి గిఫ్ట్‌తో సాగనంపారు.

# డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ ఆంధ్ర సంకల్ప దీక్ష కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఫిబ్రవరి 15)

మండల కేంద్రమైన ఉలవపాడు జివిఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర సంకల్ప దీక్ష కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి లక్ష్మీ సుధారాణి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ప్రతినెల మూడో శనివారం స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించాలని, కావున విద్యార్థులందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మన కళాశాలను కూడా పచ్చదనం - పరిశుభ్రత విభాగంలో ఉత్తమమైన స్థితిలో ఉంచాలని కోరారు. అనంతరం ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ వై. సుధాకర బాబు విద్యార్థులు చేత స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులందరూ కళాశాలలోనే గాక మీ గ్రామంలోని పరిసర ప్రాంతాల్లో కూడా స్వచ్ఛ ఆంధ్ర ప్రాశస్త్యాన్ని తెలియజేసి అందరికీ అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర గ్రంథాలయంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఫిబ్రవరి 15)

జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలు నందు స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సహకారంతో ఉప గ్రంథపాలకురాలు బొమ్మల కోటేశ్వరి గ్రంథాలయంలోని అన్నీ విభాగాలలోని బూజులు దులిపి, ర్యాక్స్ లోని పుస్తకాలు దుమ్ము దులిపి వరుస క్రమంలో మార్చుకోవటం, గ్రంథాలయం బయట చుట్టూ పరిసరాలు, టాయిలెట్స్, గ్రంథాలయం పై భాగంలోని పరిసరాలు శుభ్రం చేశారు. శుభ్రం చేసిన పరిసరాలలో పేపర్స్ చించి వేయకూడదని, తాగునీరు, కూలర్స్ దగ్గర చేతులు కడిగి బురద చేయరాదని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించటం జరుగు తుందని గ్రంథాలయ పరిసరాలు మాత్రమే గాక, మన ఇంటి పరిసరాలు కూడా శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను చెత్త డబ్బాలలోనే వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠకులు కూడా పాల్గొనాలని ఉపగ్రంథపాలకురాలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది కె.సంపూర్ణమ్మ, పి.ఇమ్మనుయేలు, పి.దయామణి, లక్ష్మి పాల్గొన్నారు.

# పొదిలిలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్రా కార్యక్రమం

## నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ

## భారీగా పాల్గొన్న విద్యార్థులు, సచివాలయ సిబ్బంది,మున్సిపల్ కార్మికులు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

పొదిలి పట్టణంలో నగర కమీషనర్ పి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వర్ణాంద్ర, స్వచ్ఛంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో, సచివాలయ, మున్సిపల్ సిబ్బందితో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత, తడి చెత్త, పొడి చెత్త పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నగర పంచాయతీ కమిషనర్ పులి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు వారివారి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేటట్లు చూసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు మారుతిరావు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులు, సచివాలయ, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# షేక్ యాసిన్‌ను సన్మానించిన పొదిలి మానవత కమిటీ సభ్యులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు షేక్ యాసిన్ పుట్టినరోజు సందర్భంగా మానవత శాశ్వత భవన నిర్మాణానికి రూ.10,116 విరాళం ఇచ్చాడు. ఈ సందర్భంగా మానవత కార్యాలయంలో శాలువా, పూలమాల వేసి, స్వీట్ తినిపించి ఘనంగా సత్కరించారు.

మానవతా శాశ్వత భవన నిర్మాణానికి

# షేక్ యాసీన్ రూ.10,116 విరాళం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, ఫిబ్రవరి 15)

మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యుడు చిన్ననాటి స్నేహితుల బృందం సభ్యుడు షేక్ యాసిన్ పుట్టినరోజు, పెళ్లిరోజు సందర్భంగా మానవతా శాశ్వత భవన నిర్మాణానికి రూ.10,116ల విరాళాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారికి సంస్థ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.





On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com